

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 18 అక్టోబరు 2025 పేజీలు 8

## ప్రమాణాలతో కూడిన విద్య, వైద్యం,

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- మక్తల్‌లో ఉచితచేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి



**మక్తల్ సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ప్రమాణాలతో కూడిన విద్య,మెరుగైన వైద్యం, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సాంకేతిక శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గత ప్రభుత్వ హయంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకి సన్నబియ్యం,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను రాజకీయాలకు అతీతంగా మంజూరు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితచేపపిల్లల పంపిణీ కార్లక్రమంలో భాగంగా శుక్రవారం మక్తల్ మండల పరిధిలోని సంగంబండ దివంగత చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌తో పాటు మక్తల్ పట్టణంలోని పెద్ద చెరువు మిని ట్యాంక్ బండ్ లో చేప పిల్లలను మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తో కలిసి విడుదల చేశారు. అనంతరం రూ.377 లక్షల వ్యయంతో మక్తల్ మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు మంత్రులు శంకుస్థాపన చేసి వన మహోత్సవంలో భాగంగా మినీ ట్యాంక్ బండ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఆ తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో వంద శాతం రాయితీతో 26 వేల చెరువుల్లో 88 కోట్ల చేపపిల్లలు,10 కోట్ల రొయ్య పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాళ్ళతో తనకు అవినాభావ సంబంధం ఉందని, తమ ప్రాంతాలు సంగారెడ్డి, జోగిపేట, సదాశివ పేటలలో ఆ సామాజిక వర్గానికి చెందిన వాళ్లుచాలా ఉన్నారన్నారు. బీసీ సమాజంలో నాయకత్వం ఎదగాలని, తద్వారా వెనకబడ్డ కులాలకు బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందుతుందన్నారు. ఎస్సీ సామాజిక వర్గాల 30 ఏళ్ల పోరాటానికి చరమగీతం పడి వారి వర్గీకరణ కల నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీ అని, సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. బీసీ సమాజంలో నూటికి నూరు శాతం కమిట్మెంట్ ఉన్న నాయకుడు వాకిటి శ్రీహరి అని ముదిరాజ్ కులంలో పుట్టిన

మిగతా 2లో





# కదం తొక్కిన వనపర్తి జర్నలిస్టులు...

- ప్రభుత్వంచేస్తున్న ఆగడాలను ప్రజలకు నిక్షక్షపాతంగా కథనాలు ప్రచురిస్తే తప్పు అవుతుందా
- జర్నలిస్టులపై, మీడియాపై అణిచివేత చేస్తే జర్నలిస్టులు సంఘటితంగా ఉద్యమిస్తాం
- సాక్షి జిల్లా ఇన్చార్జ్ బోల్లమోని రమేష్
- టియుడబ్ల్యూజే-143 జిల్లా అధ్యక్షులు బక్షి శ్రీధర్ రావు
- వనపర్తి కలెక్టరేట్ ముందు ధర్నాలో పాల్గొన్న వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు, కుల ప్రజా సంఘాల నాయకులు



**వనపర్తి ప్రతినిధి సూర్యన్యూస్:** ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ, ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను ఎండగడుతూ.. ప్రజా సంక్షేమంలో ఇక్కడ లోటు పాటు జరిగిన మీడియా పాత్ర చాలా కీలకంగా ఉంటుందని, ప్రజల కోసం వార్తా కథనాలతో ప్రజలను మేల్కొల్పుతూ ప్రజలకు బాసటగా నిలుస్తున్న పత్రికల స్వేచ్ఛను హరింపజేస్తున్న ప్రభుత్వాలు మీడియా పక్షపాతిగా ఉండాలి గాని అధికారం ఉందని జర్నలిస్టులపై మీడియా సంస్థలపై అక్రమ కేసులు పెట్టి ఇరుకాటంలో పెట్టాలని చూస్తే ప్రజాస్వామ్యబద్ధంగా ఎదురుకోవడానికి సిద్ధంగా ఉన్నామని సాక్షి జిల్లా ఇన్చార్జి బొల్లమోని రమేష్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ -143 వనపర్తి జిల్లా అధ్యక్షులు బక్షి శ్రీధర్ రావు అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ ముందు సాక్షి పత్రిక, మీడియాపై ప్రభుత్వం చేస్తున్న దాడులను ఖండిస్తూ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ నాయకులు , ప్రజా సంఘాల నాయకులు, వర్కింగ్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని పత్రిక స్వేచ్ఛ హరింప చేస్తే సహించబోమని నినాదం చేస్తూ ముక్తకంఠంతో సంఘీభావం తెలిపి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పలువురు నాయ కులు మాట్లాడుతూ రాజ్యాం గంలో కల్పించిన స్వేచ్ఛను హరింప చేసిన వారిపై, వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలతో అక్రమ కేసులు మీడియా పై గొడ్డలి పెట్టు వంటివి చర్యలు అని వారు మండిపడ్డారు. నిజాలు నిర్భయంగా రాస్తూ వాస్తవాలను పత్రికకథనాలతో ప్రచురిస్తే ప్రజలకు మేలు జరగడంతో పాటు ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుగా మీడియా వ్యవస్థ నడుస్తుం దని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో పూప్రజాస్వా మ్యంలో

మిగతా 2లో

## సృజనాత్మకతకు పదును

# టిఎల్ఎం ద్వారానే గుణాత్మక విద్య సాకారం

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**




**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** ఉత్తమ బోధనాభ్యసన సామగ్రి ని తయారు చేయడం ద్వారానే విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చని, తద్వారా విద్యారంగంలో గుణాత్మక మార్పులు తీసుకురావచ్చని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఉద్ఘాటించారు. స్థానిక మోడల్ బేసిక్ హై స్కూల్లో శుక్రవారం జరిగిన జిల్లా టీఎల్ఎం 2025 మేళాకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉపాధ్యాయులు తాము తయారుచేసిన వినూత్నమైన టి ఎల్ ఎం ప్రదర్శించడం వలన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇద్దరికీ బోధన-అభ్యాస ప్రక్రియ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ఈ సామగ్రి సహాయంతో విద్యార్థులు పాఠ్య పుస్తకంలోని క్లిష్టమైన విషయాలను కూడా సులభంగా, ఆసక్తికరంగా అర్థం చేసుకోగలుగుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు తమ సృజనాత్మక నైపుణ్యాలను ఉపయోగించి తయారు చేసిన కొత్త బోధన పద్ధతులను ఇతరులతో పంచుకోవడానికి ఈ మేళా ఒక చక్కని వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తమ ఆలోచనలను, అనుభవాలను పంచుకోవడానికి మరియు ఉత్తమ పద్ధతులను నేర్చుకోవడానికి ఈ మేళాలు గొప్ప అవకాశం కల్పిసా ్తయని తెలిపారు. అకాడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉపాధ్యాయ లోకం ఈ మేళాలను సద్వినియోగం చేసుకొని, నూతన బోధనా విధానాల ద్వారా విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. చక్కటి ప్రదర్శనలు చేసిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

మిగతా 2లో

## మండల కేంద్రములో ఆధార్ నమోదు కేంద్రం ఎక్కడ

**రాజోలి సూర్య న్యూస్:** రాజోలి మండల కేంద్రంలో 11గ్రామాలకు గాను సుమారు 40000వేల జనాభా కానీ మండల కేంద్రము లొ కనీసం ఒక్క ఆధార్ నమోదు కేంద్రం కూడా లేదు చదువుకునే చిన్నపిల్లలు ఆడవాళ్లు ఏదైనా సరే ఆధార్ కార్డులో పేర్లు స్పెల్లింగులు ఈ కే వై సీ అడ్రెస్స్ మార్పులు కార్డులో ఏ తప్పులు ఉన్నావేరే వడ్డేపల్లి మండలంలోశాంతినగర్ లేదా మానపాడు లేదాపక్క రాష్ట్రంలో కర్నూలు లేదా గూడూరు ఇలా వెళ్ళి ఆధార్ కార్డు సరిచేసుకోవలసి వస్తుంది చాలా ఇబ్బందులు పడుతున్నారు రాజోలి మండల కేంద్రంలో మీ సేవా కేంద్రాలు ఉన్నాకూడా అందులో ఆధార్ నమోదు కేంద్రం లేదు రాజోలి మండల ప్రజలు అందరూచాలా ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి మన మండలానికి ఆధార్ ఆధార్ సెంటర్ కావాలని రాజోలి మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలి -మండల విద్యాధికారి బషీర్ అహ్మద్



**లింగాల, సూర్యన్యూస్:** ఉపాధ్యా యులు తమ బాధ్యతలను విస్మరించకుండా అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ సూచించారు. శుక్రవారం సూరాపూర్, బాకారం పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లివిద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. పిల్లలకు సులువైన రీతిలో పాఠ్యాంశాలను బోధించి విద్యార్థుల దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలన్నా రు. ఎఫ్ఆర్ఎస్ 100% నమోదు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా, మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ప్రధానోపాధ్యాయులకు వంట ఏజెన్సీలకు చెప్పారు. సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు సంబంధించి నటువంటి అన్ని రికార్డులను నిర్వహించాలని అన్నారు.

## అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు





**నవాబుపేట్ సూర్య న్యూస్:** అదుపుతప్పి కారు చెట్టును ఢీకొన్న సంఘటన మండల పరిధిలోని ఎన్మనగండ్ల సమీపంలో చోటుచేసుకుంది.హెడ్ కానిస్టేబుల్ సురేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా, కొందుర్గు మండలం, శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన ఖాజా అనే వ్యక్తి జిల్లా కేంద్రం నుండి మండల కేంద్రం వైపు తన కారులో వస్తుండగా మండల పరిధిలోని గద్దగుండు సమీపంలో కారు అదుపుతప్పి మామిడి చెట్టును ఢీకొట్టాడు. కాగాఎలాంటిప్రాణ నష్టం జరగలేదు. ఖాజా ఒక్కడే కారులో ఉన్నందున తలకు చేతులకు బలమైన గాయాలు అయ్యాయి.కాగా ఖాజాను అంబులెన్స్ సిబ్బంది, ఈఎంటి రాఘవేందర్,పైలట్ చెన్నయ్యలు జిల్లాఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటిస్తాం



**మహబూబ్ నగర్ సూర్యన్యూస్:** జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోనియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రైవేట్ స్కూల్ అన్నీ కూడా స్వచ్ఛందంగా ఈరోజు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సంపూర్ణంగా బందును ఇస్తున్నట్లు జిల్లా ప్రైవేట్ స్కూలు అధ్యక్షులు ఎన్ ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు బంద్ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా అదేవిధంగా బీసీ జేఏసీ ఏదైతే బందును తలపెట్టిందో వారికి సంపూర్ణ మద్దతును ఇస్తున్నట్లు జిల్లా ప్రైవేట్ స్కూల్ ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, రాఘవేందర్ గౌడ్, రామచంద్ర ,జి మాధవి ,మల్లికార్జున్ ,భాను ప్రతాప్ ,రూపవతి ,నాజియా సుల్తానా ,అత్తర్ బేగం ,అంబాజీ ,సాహెబ్ హుస్సేన్ ,సురేందర్ గౌడ్ ,హరినాథ్ గౌడ్ పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



**నవాబుపేట్ సూర్య న్యూస్:** యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన నక్కపోతుల నవదీప్(21)అనే యువకుడు ఐటిఐ డిజిటల్ మెకానిక్ పూర్తి చేసి ప్రస్తుతం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు.కాగా ప్రభుత్వం ఉద్యోగాలు వేయడం లేదని,ఇంకా తనకు ప్రభుత్వ ఉద్యోగం రాదని తరచూ అంటుండేవాడని,దీంతో తనకు ప్రభుత్వ ఉద్యోగం రాదనే బెంగతో శుక్రవారం ఉదయం దాదాపు 11గంటల సమయంలో ఇంటిలో ఎవ్వరు లేనప్పుడు గదిలోని ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వారు తెలిపారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

శ్రీహరి ఆ జాతికే గర్వకారణం అని కొనియాడారు. గతంలో ఈ ప్రాంతానికి వచ్చిన సందర్భంగా తన శాఖకు సంబంధించి అనేక అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఇకపై ప్రతీ 30 కిలోమీటర్లకు ఒక డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయం తీసుకుందని, జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉంటుందని, అలాంటి బ్లాక్ పాయింట్ల వద్ద ట్రామా సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఈ ఏడాదిలో డిసెంబర్ లో ట్రామా సెంటర్లు అందుబాటులోకి వస్తాయని మంత్రి చెప్పారు. గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు 6 నెలల్లో మహబూబ్‌నగర్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్, ఎంఆర్ఐ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. నారాయణపేటలో 50 సీట్లతో ఇప్పటికే మెడికల్ కాలేజీ అందుబాటులోకి తీసుకొని వచ్చామని, మరో 9 నెలల్లో చికిత్స కోసం హైదరాబాద్ వరకు వెళ్లకుండా గ్రామాల్లోనే చికిత్సా అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. సభలో మంత్రి వాకిటిశ్రీహరి మాట్లాడుతూ బీద బడుగు బలహీనర్గాలకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పక్కన కృష్ణమ్మ పారుతున్నా గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మక్తల్ ప్రాంతానికి నీళ్లు రాలేదనీ, కాంట్రాక్టర్లను బతికించడానికే గత పాలకులు ప్రాజెక్టులు తెచ్చారని ఎద్దేవా చేశారు. గత పాలకుల మాటలే తప్ప చేతలు లేవు అన్నారు.గత పాలకులు మైక్ పట్టుకున్న ప్రతిసారి జీవో 69,14 అని కాగితాలు చూపించి మాత్రమే కాలం గడిపారు తప్ప ప్రాజెక్టు పూర్తి చేయలేదనీ ధ్వజమెత్తారు. ఈ ప్రాంతం వెనుబాటుతనానికి గురి అయిందని గుర్తించి, జీవో నెం 69,14 ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం కావాలని నారాయణపేట- మక్తల్-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతం అభివృద్ధి కావాలని కృషి చేస్తున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయకుండా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చివరి అవకాశం కింద నీళ్లు ఇస్తాం జీవో ఇచ్చి కాన్సల్ చేసిందన్నారు. ఈ సందర్భంగా మనం సత్యసాయి బాబాను గుర్తు చేసుకోవాలని 75 గ్రామాలకు నీరు అందిస్తూ పైపు లైన్‌వేస్తే.. అలా కాదు మేము ఎక్కువ చదివాం మాకు ఎక్కువ తెలుసని,కాంట్రాక్టర్ల కోసం పక్కనే ఉన్న ప్రాజెక్టు మూసివేసి ఇక్కడ ఉన్న నీళ్లను శ్రీశైలం దగ్గర ఏలూరు బ్యాక్ వాటర్ కి తరలించి అక్కడి నుండి నాగర్‌కర్నూలుటు జడ్చర్లటు మరికల్ నుండి నారాయణపేట, మక్తల్‌కి నీళ్లుఇచ్చే పరిస్థితి దాపురించిందని, ఎక్కడ ఏ చిన్న పైపు పగిలినా నీటి సరఫరా నిలిచిపోతుందని చెప్పారు.30 కిలోమీటర్ల దూరంలో కృష్ణమ్మ నీళ్లు ఇస్తుంటే 330 కిలోమీటర్ల దూరం టెలర్స్ పెట్టడం జరిగిందనీ,కాంట్రాక్టర్లను బతికించడానికే గతపాలకులు ఈ నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి కాలువల నీళ్లు ఇస్తాం అని కథలు చెప్పారు తప్ప ప్రాజెక్టు పూర్తి చేయకపోగా, నారాయణపేట - మక్తల్ - కొడంగల్ ప్రాజెక్టు పూర్తి చేస్తుంటే అడుగడుగునా అడ్డుకోవాలని చూస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టు కోసం భూమి ఇచ్చిన వారిని బిఆర్ఎస్.నాయకులు రెచ్చగొడుతున్నారు అని భూ సేకరణలో భాగంగా భూములు ఇచ్చిన వారికి మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో ఎకరానికి 14 లక్షలు ఉంటే 20 లక్షలు పెంచి



ఇచ్చామని తెలిపారు. ఈ ప్రాంతం వెనుకబాటుతనానికి గురి కాకుండా మళ్ళీ ఒక భూత్పూర్,నేరడగం కాకుండా 94% రైతులు స్వచ్ఛందంగా ఈ ప్రాజెక్టుకు భూమి ఇవ్వడం జరిగిందని వెల్లడించారు.ఏదైనా శాఖకు మార్చిలో బడ్జెట్ కేటాయిస్తే మళ్ళీ మార్చిలోనే బడ్జెట్ పెంచుతారు కానీ తాను మధ్యలో మంత్రిగా పదవి బాధ్యతలు తీసుకున్న తరువాత గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపుగా 123 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని తెలిపారు.ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మత్స్య శాఖ కేటాయించడం దేశంలోనే ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు.గతంలో చేప పిల్లల పంపిణీలో అక్రమాలు జరిగాయనీ, తాను బాధ్యతలు తీసుకున్న తరువాత మత్స్య శాఖను ప్రక్షాళన చేశానని చెప్పారు. అన్ని చెరువుల దగ్గర చేప గుర్తు వున్న బోర్డు ఏర్పాటు చేసి అందులో చేప రకం,ఎన్ని చేపలు వదిలాం,సంఘం అధ్యక్షుడు పేరు, ఎస్ ఐ పేరు ఫోన్ నెంబర్ తో కూడిన వివరాలు ఉంటాయన్నారు.ఈరోజు ప్రారంభం చేసిన చేపల పంపిణీ ద్వారా 5 లక్షల కుటుంబాలకు ఉపాధి కలుగుతుందని, ఈ ఘనత తమ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.మక్తల్ నియోజకవర్గంలో 255 నీటి వనరులు ఉన్నాయని వాటిలో 94 లక్షల చేప పిల్లలను వదలడం జరుగుతుందని, దీనివల్ల 46 మత్స్య సహకార సంఘాలలోని 4500 కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. మక్తల్ పట్టణంలో మినీ ట్యాంక్ బండ్ బ్యూటిఫికేషన్ పనులు దాదాపుగా 4 కోట్లతో ప్రారంభించామని, ఈ పనులు కూడ అడ్డుకోవడానికి బిఆర్ఎస్ నాయకులు ప్రయత్నం చేశారనీ ఎన్ని అడ్డంకులు ఎదురైనా సుందరీ కరణ పనులను పూర్తి చేసి తీరుతాం అన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ వైరల్ ఫీవర్ తో బాధ పడుతున్నసరే చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి వచ్చారని, ఇది వరకే మక్తల్ నియోజకవర్గానికి 2 ఆసుపత్రులు ఆత్మకూరు 22 కోట్లతో నిర్మాణం,మక్తల్ ప్రాంతంలో 42 కోట్లతో నిర్మాణం,2 డయాలసిస్ సెంటర్లు,5 అంబులెన్స్,అమరచింత మండల కేంద్రంలో ఉన్న ఆసుపత్రికి 23 మంది వైద్య శాఖ స్టాఫ్‌ను మంత్రి దామోదర రాజనర్సింహ కేటాయించారని గుర్తు చేశారు. మన ప్రాంతానికి నిధులు కేటాయించడంలో చొరవ చూపిస్తున్న దామోదర రాజనర్సింహ మన జిల్లాకు ఇన్చార్జి రావడం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్, ఎమ్మెల్యేలు డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఈర్లపల్లి శంకర్, రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ సాయి, మత్స్య శాఖ డైరెక్టర్ నిఖిల, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, జిల్లా మత్స్యశాఖ చైర్మన్ కాంత్ కుమార్, మత్స్యశాఖ జిల్లా అధికారి రహమాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎల్‌ఎం ద్వారానే గుణాత్మక విద్య సాకారం

(మొదటిపేజీ తరువాయి)

మండల స్థాయిలో నిర్వహించిన మేళాలో బహుమతి పొందిన 169 బోధనోపకరణాలను జిల్లాస్థాయిలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సుధాకర్ రెడ్డి, వివిధ మండలాల విద్యాధికారులు, గెజిటెడ్ హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన బోధనోపకరణాలు. మోడల్ బేసిక్ పాఠశాలల్లో నిర్వహించిన జిల్లా స్థాయి మేళాలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన బోధనోపకరణాలు. తెలుగులో- ప్రథమ బహుమతి : యుపిఎస్ కొమిరెడ్డిపల్లి (మూసాపేట మండల్), ద్వితీయ బహుమతి: పీఎస్ సంగాయిపల్లి తాండ (మహమ్మదాబాద్ మండల్), ఇంగ్లీష్‌లో ప్రథమ బహుమతి : పీఎస్ చౌదర్పల్లి (మహబూబ్నగర్ రూరల్), ద్వితీయ బహుమతి:పీఎస్ చిన్నపల్లి (జడ్చర్ల మండల్), పరిసరాల విజ్ఞానం లో ప్రథమ బహుమతి: పీఎస్ చెన్నారెడ్డి పల్లి ( నవాబ్ పేట మండల్), ద్వితీయ బహుమతి:పీఎస్ ఆర్ ఎస్పీ తాండ (జడ్చర్ల మండలం), గణితం లో ప్రథమ బహుమతి :పిఎస్ కూచుర్ (నవాబుపేట మండల్), ద్వితీయ బహుమతి: యూపీఎస్ హస్నాపూర్ (భూత్పూర్ మండల్), ఉర్దూ మీడియం విభాగంలో- ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల న్యూ టౌన్, మొదటిస్థానంలో మహబూబ్నగర్ అర్బన్ నిలిచాయి.

## కదం తొక్కిన వనపర్తి జర్నలిస్టులు...

(మొదటిపేజీ తరువాయి)

మీడియా ఫోర్త్ ఎస్టేట్గా ఉన్న అధికారంలో ఉన్న ప్రభుత్వాలు చేస్తున్న ఆగడాలు కొనసాగని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ పత్రికలు నిర్విరామంగా నడుస్తాయని, భూగోళంలో సూర్యుడు ఎంత ప్రకాశవంతంగా వెళ్ళగొందుతాడో అంతే రీతిలో ప్రజల పక్షాన నిరంతరంగా మీడియా వ్యవస్థలు నడుస్తాయన్నారు. అధికారం ఉందని మీడియాపై, జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టి హింసించడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పత్రికలకు చెందిన వంద మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ పరిసరాలు శుభ్రం చేసి,గదికి మరమ్మత్తులు చేయాలి : సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య



**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** వనపర్తి పట్టణం పీర్లగుట్టలో ఉన్న వాటర్ ట్యాంక్ని, కార్మికులు,స్టార్టర్ ఉండే గదిని సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో నివసించే ప్రతి ఒక్కరు త్రాగే మంచినీరు ఈ పీర్లగుట్టలోని వాటర్ ట్యాంకు నుండి పట్టణ ప్రజలకు చేరుతుందని, వాటర్ ట్యాంక్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, అలాగే అక్కడే ఉన్న ఒక గదిని ఆయన పరిశీలించారు. గదిలో మంచినీళ్లు ట్యాంకులకు చేర్చుకొనుటకు ఉపయోగించే స్టార్టర్ ఉండడం జరిగిందని, అదే గదిలో రాత్రి సమయంలో కార్మికులు వాటర్ ని ట్యాంక్ లో నింపడానికి అదే గాదిలో ఉండటం జరుగుతుందని అయన అన్నారు. అయితే ఆ గదికి తలుపులు, కిటికీ తలుపులు లేవని, ముందర ఉన్న షట్టర్ కిందికి రావడం లేకుండా పైకె ఉండడం తో వర్షం వచ్చినప్పుడు చలిగాలులు వీచినప్పుడు కార్మికులకు అక్కడ ఉండి పని చేయుటకు చాలా ఇబ్బంది అవుతుందని, అపరిచితులు స్టార్టర్ బాక్స్ ని ధ్వంసం చేసే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. వెంటనే వనపర్తి మున్సిపల్ కమిషనర్ వాటర్ ట్యాంక్ పరిసరాలను గదిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరిన సామాజిక కార్యకర్త గౌని కాడి యాదయ్య.

## పశువులకు గాలికుంటు టీకాలు



**మద్దూరు సూర్య న్యూస్ :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని శుక్రవారం రోజు డాక్టర్ సబిత ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు టీకాలు వేయడం జరిగింది. మండల పరిధిలోని పెదిరి పాడు, రేణివట్ల, పల్లెర్ల, గోకుల్ నగర్, చేన్వర్ వంటి గ్రామాల్లో 191 ఆవులకు 90 గేదెలకు గాలికుంటు టీకాలు వేయడం జరిగిందని డాక్టర్ సబిత తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విశాల, హాయ్ శాఖ సిబ్బంది దేవేందర్ , యుద్ధం నాయక్, గోపాలమిత్ర బృందం వారు, రైతులు పాల్గొన్నారు.

## బిజెపిది రెండు నాలుకల ధోరణి

- బిసి రిజర్వేషన్‌లను అడ్డుకున్నది బిజెపి ప్రభుత్వమే
- నేడు జరిగే బీసీ బందులో పాల్గొందాం బిజెపి వైఖరిని ఎండ కడదాం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని, రెండు నాలుకల వైఖరి వహించే బీజేపీ నేతల దురుద్దేశం రాష్ట్ర ప్రజలందరికీ దేశ ప్రజలందరికీ తెలిసిపోయిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై చర్చించేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి అఖిలపక్షంగా వచ్చి ప్రధానమంత్రిని కలిసి లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పదేపదే కోరిన ఎటువంటి స్పందన లేదని ఎమ్మెల్యే తెలిపారు ఈ సందర్భంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పై మంకుపట్టు వీడని కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 18న రాష్ట్రంలో బిజెపికి వ్యతిరేకంగా జరుగుతున్న బిసి బంధు నిరసన కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందని సుప్రీంకోర్టు తీర్పు రాగానే బీసీల రిజర్వేషన్ అంశంపై చర్చించి ఈ నెల 23న జరగనున్న క్యాబినెట్ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

## ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు: ఎస్పై వెంకటేశ్వర్లు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను మరియు పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. బస్టాండ్, ప్రధాన చౌరస్తాలలో పోలీసులు ఆకస్మికంగా ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్‌తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ పెబ్బేరు కళాశాలలో సిపిఆర్ అవేర్నెస్ ప్రోగ్రాం



**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు నందు వనపర్తి డిస్టిక్ మెడికల్ కోఆర్డినేటర్ షేక్ మహబూబ్ బాషా. ఆధ్వర్యంలో సి పి ఆర్ గురించి మహమ్మద్ ఈఎంటి, ఎండి మాసూం బాబా ఈఎంటి వారు విద్యార్థులకు అత్యవసర సమయాలలో మనిషి ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో సిపిఆర్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. పెబ్బేర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు అధ్యాపకులకు బోధన సిబ్బందికి, సిపిఆర్‌ను ఐదు రకాల అంశాలను, సిపిఎం చేస్తున్నప్పుడు సేఫ్టీ చూసుకోవాలి, పల్స్, బ్రీతింగ్, అంబులెన్స్ కాల్ చేయడం, సిపిఆర్ ట్రీట్మెంట్ ప్రారంభించడం మొదలైన అంశాల గురించి ప్రామాణికంగా చేసుకొని సిపిఆర్ ను చేయాలి అని సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

- ప్రతీ గ్రామంలోనూ కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి
- పార్టీ నేతలు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి
- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి దిశానిర్దేశం



**జడ్చర్ల, సూర్య :** కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ సత్తాను చాటాలని, ప్రతీ గ్రామంలోనూ విజయకేతనాన్ని ఎగురవేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకూ తాను అండగా నిలబడతానని, అలాగే పార్టీ శ్రేణులు కూడా పార్టీని విజయపథంలో నడిపించడంలో తనకు సహకారం అందించాలని కోరారు. బీసీసీ ఎన్నికలపై అభిప్రాయాలను సేకరించడం కోసం కాంగ్రెస్ అధిష్టానం నిర్వహిస్తున్న సంఘటన్ సృజన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త తన బలమని చెప్పారు. కార్యకర్తలు అందరికీ తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, ప్రతి కార్యకర్తను తనకుటుంబ సభ్యుడిగానే భావిస్తానని పేర్కొన్నారు. కార్యకర్తలు కూడా ప్రజాదరణ చూరగొని. పార్టీకి విజయాలను అందించడంలో తనకు అండగా నిలవాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ నేతలు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని, అందరూ కలిసి సమన్వయంతో పని చేయడం ద్వారా ప్రతీ స్థానంలోనూ పార్టీ అభ్యర్థులు గెలిచేలా చూడాలన్నారు. దీని కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలని, గడచిన 22 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి కార్యకర్త కూడా కాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్ అని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకోవడమే సంఘటన్ సృజన్ అభియాన్ ప్రధాన ఉద్దేశం అన్నారు. ప్రతి గ్రామం, ప్రతి బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకం అవుతూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. జడ్చర్ల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని పునరుద్ఘాటించారు. నియోజకవర్గంలో విద్యావ్యవస్థ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నవోదయ విద్యాలయం, ట్రిపుల్ ఐటీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ఏటీసీ లను మంజూరు చేయించానని గుర్తు చేసారు. నియోజకవర్గంలో విద్యుత్ కొరతను నివారించేందుకు ఇప్పటికే 21 సబ్ స్టేషన్లు మంజూరు చేయించానని ప్రస్తావించారు. అదేవిధంగా ఆర్ అండ్ బీ, పంచాయితీ రాజ్, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రోడ్ల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు పూర్తి స్థాయిలో సాధించే దిశగా కృషి చేస్తున్నానని వెల్లడించారు. ఒకప్పుడు జడ్చర్ల అంటే అది ఎక్కడ ఉందని అడిగే వారని, ఇప్పుడు జడ్చర్ల అంటే తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో గుర్తుండేలా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. బాదేపల్లి పాఠశాల పూర్వ విద్యార్థుల... సూరేళ్ల పండుగ సందర్భంగా రాబోయే నవంబర్ 29న జడ్చర్ల కేంద్రంలో సినీ కళాకారులతో మ్యూజికల్ నైట్ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ మ్యూజికల్ నైట్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఆహ్వానిస్తానని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇది జడ్చర్ల ప్రజలకు ఒక వేడుకలా ఉంటుందని అని అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కాగా స్థానిక చంద్ర గార్డెన్స్ లో శుక్రవారం ఉదయం నిర్వహించిన ఏ- బ్లాక్ సమావేశంలో జడ్చర్ల, మిడ్జిల్, ఊర్కొండ మండలాల నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు స్వీకరించగా, మధ్యాహ్నం 3 గంటలకు జరిగిన బీ- బ్లాక్ సమావేశంలో బాలానగర్, నవాబ్‌పేట్, రాజాపురం మండలాల నాయకులు, కార్యకర్తలతో అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అబ్జర్వర్, కర్ణాటక ఎంఎల్సీ ఎం. నారాయణస్వామి, టీపీసీసీ అబ్జర్వర్ లుగా రాష్ట్ర ఫిషరీస్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, జాకీర్ ఉస్మాన్, జిల్లా పార్టీ అధ్యక్షులు దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ ఛైర్మన్, మార్కెట్ ఛైర్పర్సన్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ

- మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం వడ్డేపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన
- వడ్డేపల్లి తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేత



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా వడ్డేపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎం ఆర్‌పిఎస్, విహెచ్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ వడ్డేపల్లి మండలం జాతీయ కార్యదర్శి కొంకల బీమన్న మాదిగ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి, బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడటాన్ని నిరసిస్తూ వడ్డేపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది. ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నది. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసింది. దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని, అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దళితుడైన బిఆర్ గవాయి గారు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అందుకే అహంపూరితంగా ఈ దాడికి తెగపడ్డారు. కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి. అలాగే దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి. అందుకోసం సుప్రీం కోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డు జడ్జీలను దర్యాప్తు కోసం నియమించాలని అలాగే ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థల్లో పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని, ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోని తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

# 42% బీసీ రిజర్వేషన్ సాధనకై తెలంగాణ బంద్‌ను విజయవంతం చెయ్యాలి

- ప్రజలకు పెద్దకొత్తపల్లి బీసీ ఐక్యవేదిక పిలుపు



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర బందుకు పెద్దకొత్తపల్లి మండలకేంద్రంలోని బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెద్దకొత్తపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు డాక్టర్ కురుమూర్తి, గుట్టకాడి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఒక ప్రెస్‌మీట్ నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ బీసీ వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం, రాబోయే తరాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు 42 శాతం రిజర్వేషన్ తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది మన హక్కు మన భావితరాల భవిష్యత్తు కోసం చేసే ఉద్యమం అని వారు స్పష్టం చేశారు. బీసీలు, మత్స్యకారులు, యాదవులు, విశ్వబ్రాహ్మణులు, ఇతర వృత్తివర్గాలు ఒకటై ఉద్యమించాల్సిన సమయం ఇదేనని వారు పిలుపునిచ్చారు. ప్రజలు, పెద్దలు, యువకులు, మహిళలు అందరూ బంద్ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం మండల అధ్యక్షుడు గడ్డి కోపుల ఎల్లయ్య, నగర సంఘం అధ్యక్షుడు నీరడి శంకర్, యాదవ సంఘం నాయకులు శ్రీనివాస్ యాదవ్, మత్స్యకార సంఘం మాజీ అధ్యక్షుడు చెందివెంకటస్వామి, మత్స్యకార సంఘం కార్యదర్శి పుట్టాంజనేయులు, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కోలాటం మహేష్ ఆచారి, మచ్చతర సంఘం నాయకులు అవ్వగారి లక్ష్మయ్య, కుర్మయ్య, ప్రకాష్ గౌడ్, పిట్టల శివ, శివరాములు, గడ్డి కోపుల సాయి తదితరులు పాల్గొన్నారు. నాయకులు చివరగా ఒకటై పోరాడుదాం 42% బీసీ వర్గాల రిజర్వేషన్ సాధిద్దాం అనే నినాదాలతో బంద్‌ను ప్రజా ఉద్యమంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎల్ఎల్ఎంలో మొదటి అడ్మిషన్ పొందిన వి. రవీందర్



**మహబూబ్‌నగర్ పియు సూర్యన్యూస్ :** శుక్రవారం పాలమూరు యూనివర్సిటీ న్యాయ కళాశాల యందు ఎల్ఎల్ఎంఫస్ట్‌పేజ్ కౌన్సిలింగ్ నిర్వహించారు. మొదటి సీటు పొందిన వి.రవీందర్‌కు పాలమూరు విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె మాలవి అలాట్మెంట్ ఆర్డర్ కాపీని అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ న్యాయ కళాశాల డాక్టర్ వి. భూమయ్య ,అకాడమిక్ ఆడిట్ సెల్ కొఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రవి కుమార్, న్యాయ కళాశాల కంప్యూటర్ ఆపరేటర్ కే. జగదీశ్ కుమార్, తిరుపతమ్మ అటెండర్ పాల్గొన్నారు.

## బుద్ధారంగండిలో వినాయక విగ్రహ ప్రతిష్ట



**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని బుద్ధారం గండిశ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో స్వామి గణపతి నాగ దేవతల విగ్రహాలను ప్రతిష్టించారు కొత్తగా దేవాలయాన్ని నిర్మింప చేశారు వినాయకుని విగ్రహము గర్భగుడి నిర్మాణాన్ని ఎల్లూరు సూర్యకళ రామ్మోహన్ రావు దంపతులు నిర్మించారు ఈ పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పెంటారావు మాజీ సర్పంచ్ అచ్యుత రామారావు ఆర్ వెంకటయ్య జూనియర్ అసిస్టెంట్ నగేష్ తదితరులు ఉన్నారు.

## రాష్టస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



**గోపాలపేట సూర్య:** దీపాలు పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గోపాల్పేట మండల కేంద్రంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి దాదాపు 40 టీం లో పోటీలో పాల్గొననున్నాయి ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ శేఖర్ మన్యం నాయక్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ అడ్వకేట్ ఆంజనేయులు సంజీవ్ చంద్రశేఖర్ పశుపుల ఈశ్వర్ పాతవత్ లాలు మల్లేష్ నాయక్ శంకర్ నాయక్ సూర్యబాబు కోటేశ్వర్ రెడ్డి మల్లికార్జున్ రాజేష్ మతి నాగరాజు నిఖిల్ యాదవ్ తదితరులున్నారు.

## శ్రీశ్రీశ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### - ఈనెల19న స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**కేటిదొడ్డి సూర్యన్యూస్:** మండలంలోని వెంకటపురం గ్రామంలో గుట్టపై వెలిసిన శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ నెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. 21-10-2025 ఉ10:00 గం?లకు కళ్యాణోత్సవము సా. 07:00 గం?లకు ప్రభోత్సవము. 22-10-2025 బుధవారము సా? 06:00 గం?లకు రథోత్సవము. 23-10-2025 స్వామి వారి పల్లకి సేవ జరుగుతాయని దేవాలయం కార్యనిర్వాహక అధికారి పురంధర్ కుమార్ తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో తెలంగాణలోని పలు జిల్లాలు ఏపీ కర్ణాటక ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి తమ మొక్కలను చెల్లించుకుంటారని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసుకోవాలి

### - కలెక్టర్ విజయేంద్ర బోయి



**కోయిలకొండ సూర్య న్యూస్** .ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం వేగవంతంగా నిర్మించుకొని గృహ ప్రవేశం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. శుక్రవారం కోయిలకొండ మండలం అనంతపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో 10 ఇండ్లు మంజూరు అయినట్లు, వాటి నిర్మాణ ప్రగతి గురించి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు భీమమ్మతో మాట్లాడారు .ఎన్ని చదరపు అడుగులలో ఇంటి నిర్మాణం చేసుకుంటున్నారు.ఎంత ఖర్చు అవుతుంది తదితర వివరాలు తెలుసుకున్నారు. .ఇల్లు కంప్లీట్ అయిన శివరంజని లబ్ధిదారు ఇంటిని పరిశీలించారు. ఎక్కువ ఖర్చు చేయకుండా ప్రభుత్వ డిజైన్ ప్రకారం మంచి గా ఇల్లు నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలను అందజేసి ఇండ్ల నిర్మాణానికి సహకారాన్ని అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎంత త్వరగా పూర్తిచేస్తే అంత త్వరగా బిల్లులను లబ్ధిదారులకు అందిస్తామని ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయి లో లబ్దిదారులను అవగాహన కల్పించాలని అన్నారు, ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తేవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం కోయిలకొండ కోటను జిల్లా కలెక్టర్ సందర్శించారు. కోట ను పరిశీలించి నిర్మాణం గురించి తెలుసుకున్నారు. కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, తాసిల్దార్ రాజ గణేష్ ,ఎం.పి.డి. ఓ ధనుంజయ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ మరిచిన ప్రభుత్వం

### - కంప్యూటర్ ఆపరేటర్ సంఘం జిల్లా అధ్యక్షుడు శివలింగం - రెండు ఏళ్లు దాటినా జీతాల సమస్య పరిష్కారం కానే లేదు



**పెద్దకొత్తపల్లి. సూర్యా న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాగితం మీదకే పరిమితమయ్యాయని సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల ముందు హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఏకశిలా పార్కు వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెలలోపే సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినా ఆ హామీ అమలు కాని పరిస్థితి నెలకొంది. ప్రతి నెల ఒకటో తారీకు ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, సమగ్ర శిక్ష విభాగం సిబ్బందికి మాత్రం ఇప్పటికీ జీతాలు విడుదల చేయకపోవడం ఉద్యోగులను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టిందని వారు పేర్కొన్నారు. దీపావళి పండుగ సమీపిస్తుండగా వేతనాలు అందక పిల్లల అవసరాలు, కుటుంబ ఖర్చులు తీర్చలేక ఇబ్బంది పడుతున్నామని బాధను వ్యక్తం చేశారు.జిల్లా అధికారులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు మాకు సమాచారం లేదు అంటూ వేతనాల విషయమై తప్పించుకుంటున్నారని సమగ్ర సిబ్బంది ఆరోపించారు. మండల విద్యాశాఖ వనరుల కేంద్రాల్లో 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత లేకపోవడం, కనీస సౌకర్యాలు లేక అనారోగ్యానికి గురవుతున్నామని తెలిపారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరితే మా నెల జీతం టెస్టులకు కూడా సరిపోదు అని కొందరు ఉద్యోగులు వాపోయారు.విద్యాశాఖలో ఉద్యోగ భద్రత లేకపోవడం, వేతనాల ఆలస్యం వంటి సమస్యలు తక్షణం పరిష్కరించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కంప్యూటర్ ఆపరేటర్ సంఘం అధ్యక్షుడు శివలింగం డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# ఎంపీడీవో సూపర్డెంట్ అధికారికి వినతి పత్రం అందజేత : ఎస్ఎఫ్ఐ



**దామరగిద్ద సూర్యన్యూస్:** మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో సూపర్డెంట్ అధికారికి భారత విద్యార్థి ఫెడరేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మోహన్ మాట్లాడుతూ పిడెంపల్లి రోడ్డు గుంతలు ఏర్పడి రోడ్డుకు ఇరువైపులా ముళ్ల చెట్లు ఉండడం వలన వాహనాలు వెళ్లడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. అలాగే మల్రెడ్డిపల్లి నుండి కానుకుర్తి వరకు,పిడెంపల్లి నుండి దామరగిద్ద మెయిన్ రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లతో నిండి ఉన్నాయి, అలాగే ఆర్టీసీ అధికారులకు బస్సు నడపాలని విన్నవించగా రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఉండడం వలన బస్సులు నడపడం లేదన్నారు.చెట్లను తొలగిస్తేనే బస్సు నడుపుతాం అంటున్నారు అని అలాగే కానుకుర్తి నుండి మండల కేంద్రానికి వచ్చే హైవే రోడ్డు పై ముళ్ల చెట్లు మూలమలుపుల దగ్గర దట్టంగా గుబురుగా ఉండడం వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపో వడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది ,తక్షణమే ఈ చెట్లను ఆ గ్రామపంచాయతీ పరిదిలోని మున్సిపల్ కార్మికుల చేతచెట్లను తొలగించవల సిందిగా కోరుతున్నాము అన్నారు. మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్,ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మహేష్ కుమార్ యాదవ్, కనకప్ప, మరియు వంశీ, కార్తీక్, శ్రీశాంత్ రఘువీర్, రఫీ, రాఘవ, నాగేష్, శివకేశవ విద్యార్థులు పాల్గొన్నారు.

# వెన్నచర్లలో ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ట

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు రాజ్ కుమార్ నాయుడు.
### - వాల్మీకులు చైతన్యవంతమై ముందుకు రావాలి. రాజ్‌కుమార్ నాయుడు పిలుపు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండలంలోని వెన్నచర్ల గ్రామంలో వాల్మీకి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వేదమంత్రాల నడుమ, హోమం నిర్వహించి వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్ఠించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజ్‌కుమార్ నాయుడు, మండల అధ్యక్షుడు రామకృష్ణ నాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజ్‌కుమార్ నాయుడు మాట్లాడుతూ, వాల్మీకులు ఉన్నత విద్యను అభ్యసించి సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వాల్మీకి మహర్షి రామాయణం ద్వారా సత్ప్రవర్తన మార్గాన్ని ప్రపంచానికి చూపారని, ఆయన వారసులు ప్రజలకు సేవ చేస్తూ రాజకీయ హక్కులు సాధించాలన్నారు.ఉన్నత చదువుల్లో రాణించే వాల్మీకి విద్యార్థులకు వాల్మీకి సంఘం ఆర్థిక సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ప్రతి గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్టలు జరగాలని, వాల్మీకులు ఐక్యంగా తమ హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు.మండల అధ్యక్షుడు రామకృష్ణ నాయుడు మాట్లాడుతూ, వాల్మీకులు వెనుకబడిన వారు కాదు, కానీ వెనుకకు నెట్టబడిన వారము. ఇప్పటికైనా చైతన్యవంతమై విద్యలో రాజకీయాల్లో ఎదగాలి అని అన్నారు.కార్యక్రమంలో సుధాకర్ నాయుడు, బాలకృష్ణ నాయుడు, ఉమేష్ నాయుడు, నరసింహా నాయుడు, రామచంద్ర నాయుడు, కురుమయ్య నాయుడు, మల్లయ్య నాయుడు, విజయ్ నాయుడు, అశోక్ నాయుడు, వెంకటేష్ నాయుడు, శేఖర్ నాయుడు, శీను నాయుడు, కాశన్న నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రధమైనది

### - జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు శుక్రవారం కె ఏ జ్యోతి పదవీవిరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి పాల్గొని, ఈ సందర్భంగా ఆమె కేఏజ్యోతి రమణమ్మని ఉద్దేశించి మాట్లాడుతూ 37 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా విద్యార్థులకు సేవను అందించడం గొప్ప అదృష్టం అని తెలిపారు. పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగికి తప్పదని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఈ వృత్తిలో సుదీర్ఘకాలంగా పనిచేసినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారి సేవలను కొనియాడుతూ భావి జీవితాన్ని ఆరోగ్యంగా,అష్టైశ్వర్యాలతో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సురేష్,సెక్టోరల్ అధికారి అంపయ్య,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు స్వామి జిహెచ్ఎం లు బేబీకళ,వకుళ మాళిక, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,శుభ,భాస్కర్,బలరామ్, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## పేట రైతులకు అందుబాటులో ప్యాడీ డ్రైయ్యర్

### - మార్కెట్ కమిటీ చైర్మెన్ శివారెడ్డి



**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** నారాయణపేట మార్కెట్ యార్డులో రైతులకు వరి డ్రైయార్ యంత్రాన్ని శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆర్ సదా శివారెడ్డి ప్రారంభించారు. చిట్టెం పర్ణిక రెడ్డి సహకారంతో నారాయణపేట వ్యవసాయ మార్కెట్‌లో చైర్మన్ రాంపురం శివారెడ్డి రైతులకు మరో అధునాతన యంత్రాన్ని అందుబాటులోకి తెచ్చారు. వరి ధాన్యాన్ని ఆరబెట్టేందుకు ప్యాడీడ్రైయ్యర్‌ను ప్రభుత్వం సమకూర్చి, ట్రయల్‌రన్ చేశారు. శివారెడ్డి మాట్లాడుతూ రైతులకు జరిగే అనవసర వ్యయం తగ్గిపోతుందాని హర్షం వ్యక్తం చేశారు. ప్యాడీ డ్రైయ్యర్ రైతుల ధాన్యాన్ని ఆరబెట్టేందుకు ఎంతగానో ఉపయోగపడనుందనీ ధాన్యాన్ని ఆరబెట్టడం, రాశులు చేయడం వంటి బాధలు ఇకనుంచి రైతులకు తప్పనున్నాయనీ తెలిపారు.. వ్యవసాయ పొలాల వద్ద కల్లాలు లేని ప్రస్తుత పరిస్థి తుల్లో ఈ ప్యాడీ డ్రైయ్యర్ ప్రాముఖ్యతను సంతరిం చుకుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబెట్టి రాశులు పోసుకునేందుకు గాను రైతులకు అధిక వ్యయం అవుతోందనీ. ఇకనుంచి ఇలాంటి ఖర్చులు, రైతుల శ్రమ తొలగిపోనున్నాయనీ తెలిపారు. వానా కాలం సీజన లో ఈ యంత్రం 24 గంటలు పనీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శరణప్ప, సూపర్ వైజర్ లక్ష్మణ్, మార్కెట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి

### - హాజరైన ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్



**అలంపూర్ సూర్య న్యూస్ :** శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారిని పాండిచేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణ స్వామి దర్శించుకున్నారు. వీరికి ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ దర్శన ఏర్పాట్లు చేయగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ తో పాటు గద్వాల నియోజక వర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య, టెలికాం నెంబర్ ఇస్మాయిల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అబ్జర్వర్ ఇంచార్జి సంధ్య రెడ్డి, ఎమ్మెల్సీ ఆన్సర్ అలీ ఖాన్, అల్లంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్డాకుల రాము, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తిరుమల్, రాజీవ్ రెడ్డి, మద్దిలేటి, దేవాలయ ధర్మకర్త శేఖర్ రెడ్డి, కార్యనిర్వహణ అధికారి దీప్తి, మండల రెవెన్యూ అధికారీ మంజుల ఆయా మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు పాదయాత్రలు, పలు వినూత్న కార్యక్రమాలు

### - ఎంపీ డికే అరుణ







**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** మహబూబ్‌నగర్‌లో శుక్రవారం ఏకభారత్ ఆత్మనిర్భర్ భారత్ కార్యాచరణపై శుక్రవారం ఎంపీ డీకే అరుణ ప్రెస్ నోట్ విడుదల చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ భావి తరాలకు స్ఫూర్తిదాయకం అందుకే కనీవినీ ఎరుగని రతిలో ఈదేశ యువతలో ఆయన స్ఫూర్తిని నింపేందుకే ఆయన జయంతి ఉత్సవాలు నిర్వహిస్తాం అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకల్లో భాగంగా ఈనెల 31 నుంచి నవంబర్ 25 వరకు జిల్లాస్థాయి పాదయాత్రలు నిర్వహిస్తామన్నారు. మూడ్రోజుల పాటు పలు ప్రాంతాల్లో మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మూడు రోజుల పాటు 8 నుంచి 10 కిలోమీటర్ల మేర పాదయాత్ర, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాలకు నివాళులు, పార్లమెంట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక హెల్త్ క్యాంపులు,జీవిత చరిత్రపై ప్రత్యేక సదస్సులు, సమావేశాలు, ప్రసంగాలు, డ్రగ్స్ రహిత భారత్‌పై యువత ప్రతిజ్ఞలు, ఆత్మనిర్భర్ భారత్ పై ప్రజలతో ప్రమాణ స్వీకార కార్యక్రమాలు, పలు రకాల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రతిభావంతులకు సర్టిఫికెట్ల ప్రదానం చేస్తామన్నారు. నవంబర్ 26 – డిసెంబర్ 6 వరకు జాతీయస్థాయి పాదయాత్రలు స్టాచ్యూ ఆఫ్ యూనిటీ మార్చ్” పేరుతో జాతీయస్థాయి పాదయాత్రలను గుజరాత్ లోని కరంసద్ సర్దార్ పటేల్ పుట్టిన ఊరు నుంచికేవాడియా స్టేట్యూ ఆఫ్ యూనిటీ వరకు 150 కిలో మీటర్ల పాదయాత్ర నిర్వహిస్తామన్నారు. ఈ పాదయాత్రలో భాగంగా 150 పిట్ స్టాప్ల ద్వారా భారత సాంస్కృతిక కళా ప్రదర్శనలు,కేంద్ర మంత్రితో కలిసి పాదయాత్రలో పాల్గొననున్న 150 మంది యువ నాయకులు ప్రతి సాయంత్రం “సర్దార్ గాథ” పేరిట సర్దార్ పటేల్ గారి జీవితం, విజయాలపై ప్రముఖ పండితులు ఉపన్యాసాలు, పాదయాత్ర ప్రాంతాల్లో మేరా యువభారత్, ఎన్ ఎస్ ఎస్ ప్రాంతీయ యువ నాయకుల సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ పాదయాత్రలలో పాల్గొనాలనుకునే (యువత)/ ఔత్సాహికులు https://myb-harat.gov.in/mega_events అనే మై భారత్ పోర్టల్ ద్వారా తమ తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలలు కంటున్న వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అయ్యేలా రూపొందిన ఈ కార్యక్రమాలలో మహబూబ్ నగర్ తోపాటు రాష్ట్రంలోని, దేశంలోని ప్రతి ఒక్కరు యువత నుంచి వయో వృద్ధుల వరకు అందరూ పాలుపంచుకొని విజయవంతం చేయాలని డికే అరుణ పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**ధరూర్ సూర్య న్యూస్:** మండల మన్నాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణంలోని వారి స్వగృహం నందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు వారికి పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించి,వారికి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు కురవ గోవిందు, వేటప్ప,కాపు రాజు, బి.ఆంజనేయులు, బి.బోజన్న, రంగన్న, బోయ కృష్ణ,తెలుగు జమన్న, చిన్న నరసన్న, చిన్న మల్దకల్, రాముడు, పాగుంట తాయప్ప, జమన్న, రాజు, సుబన్, గోవిందు మరియు ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, రాజారెడ్డి, మోనేష్, వెంకటేష్ నాయుడు, ఎస్.రాము నాయుడు, శ్రీరాములు, రాజు నాయుడు, రజిని బాబు,అంజి, నరసింహులు, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ డివిజనల్ ఆఫీస్‌లో లీగల్ సర్వీసెస్ క్లినిక్ ప్రారంభం



రెవిన్యూ డివిజనల్ అధికారి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు ఆర్డిఓ సిబ్బంది పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్ సూర్యన్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం, రెవిన్యూ డివిజనల్ ఆఫీసులో వి రజని సీనియర్ సివిల్ జడ్జ్ లీగల్ సర్వీసెస్ క్లినిక్ ను ప్రారంభించారు నాల్సా (లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్స్) స్కీమ్ 2016 లో ప్రకారం ప్రతి ట్రిబునల్స్ లో లీగల్ సర్వీసెస్ క్లినిక్స్ ఏర్పాటు చేసి సీనియర్ సిటిజన్స్ కి ఉచిత న్యాయ సలహాలు, సహాయం అందించాలని తెలిపారు. మరియు తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007 ప్రకారం తల్లిదండ్రులను నిరాశ్రయులను చేసిన పిల్లల నుండి సంరక్షణ పొందడానికి లీగల్ సర్వీసెస్ క్లినిక్ లో ఉన్న పారా లీగల్ వాలంటీర్ రాజేంద్ర కుమార్ సహాయంతో సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని పేదరిక నిర్మూలన కొరకు ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో

## వడ్డేపల్లికు డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నిధులు కేటాయించండి

### - వడ్డేపల్లి మాజి జడ్పిటిసి కాశపోగు రాజు



**ఐజ సూర్య న్యూస్:** అలంపూర్ నియోజకవర్గంలోని పలు మండలాలలో అధిక లోడుతో ఇసుక టిప్పర్లు తిరగడం వలన పరిసర గ్రామాల రోడ్లు పెద్ద ఎత్తున గుంతల మయమై ప్రజలకు తిరగకుండా ఇబ్బందులకు గురవుతోందని అటువంటి వాటి పునరుద్ధరణ లో భాగంగా తుమ్మిళ్ళ నుండి ముండ్లదిన్నే నుండి కొంకల మీదుగా శాంతినగర్ నుండి కొయిలదిన్నే మీదుగా నేషనల్ హైవే మీదుగా ఇసుక ట్రిప్పర్లు ట్రాక్టర్లు అధిక లోడుతో పోవడం వలన రొడ్లు గుంతల మయంగా మారాయి వర్షాకాలంలో రొడ్ల పై జారి పడి గాయాల బారిన పడుతున్నారు. చిన్న ధన్వాడ నుండి పచ్చర్ల మీదుగా తనగల రొడ్డు మీదుగా ఇసుక ట్రాక్టర్లు తనగల రొడ్డు మీదుగా వెళ్ళడం వలన గుంతల మయంగా మారింది. కావున వడ్డేపల్లి మండల గ్రామాలు కొంకల,తనగల, కొయిలదిన్నే ,జిల్లేడుదిన్నే గ్రామాల రొడ్లకు డిఎంఎఫ్టి నిధులు కేటాయించాలని గౌరవ కలెక్టర్ వినతిపత్రం ఇచ్చిన మాజి జడ్పిటిసి కాశపోగు రాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అజయన్న సేవాదళం తాలుకా అధ్యక్షుడు చాగపురం మతిన్, తనగల మహేంద్ర, ప్రసంగీ పాల్గొన్నారు

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి ప్రజాస్వామ్యానికి విఘాతం
### - ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ మద్దిలేటి మాదిగ



**ఉర్కొండ, సూర్య న్యూస్:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై చేసిన దాడి ప్రజాస్వామ్యానికి విఘాతమని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ మద్దిలేటి అన్నారు. శుక్రవారం అందుకు నిరసనగా తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం తహసిల్దార్ యూసుఫ్ అలీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. దాడి చేసిన వ్యక్తి వెనకాల ఉన్న శక్తులను బయటికి తీయడానికి స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థతో వేగవంతమైన దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థపై చేసిన దాడిని ప్రజాస్వామిక వాదులందరూ తీవ్రంగా ఖండించారని, న్యాయవ్యవస్థపై మరింత గౌరవం పెరగాలంటే దాడి చేసిన వ్యక్తిని అతనికి సహకరించిన వ్యక్తులపై చట్టపరమైనటువంటి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్కొండ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దార రాధాకృష్ణ, నాయకులు శేఖర్, పోలే చంద్రయ్య, మాజీ సర్పంచ్ కొమ్ము రాజయ్య, భాస్కర్, మహేష్, నాగరాజు, లక్ష్మయ్య, గణేష్ గౌడ్, బక్క నాగరాజు, కొట్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం పదర మండలంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కోయిల వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూఅక్టోబర్ 7న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ (అడ్వకేట్) అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డడని జస్టిస్ గవాయ్ మీద జరిగిన దాడి అనాధికారికమైనదని, ఈ దాడి ప్రజాస్వామ్య స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉన్నదని, ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భాంతికి గురిచేసిందని అన్నారు. దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిజేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారని. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని, అందుకే అహంకారపూరితంగా ఈ దాడికి తెగబడ్డారని, దాడికి పాలు పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పదర మండల అధ్యక్షులు కొయ్యల వెంకటయ్య సీనియర్ నాయకులు కొయ్యల మల్లేష్, గుడిసె వెంకటయ్య, కే.అంజిగుడిసె సురేష్, కే.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బంద్ కు బిజెపి మద్దతు



**గోపాలపేట సూర్య :** శనివారం తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు బిజెపి పార్టీ మండల శాఖ పూర్తి మద్దతు ప్రకటించినట్లు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధనకై మద్దతు ఇస్తున్నట్లు బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మండల ఇన్చార్జి కదిరే మధు యాదవ్ తెలిపారు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు రేవల్లి మండల పార్టీ ఇంచార్జి గంధం ప్రవీణ్ కుమార్ మండల కోశాధికారి అనురాగ్ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాల్ దాస్ సురేష్ గౌడ్ పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడి ఘటన కు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన



**గోపాలపేట సూర్య :** భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడి చేయడం పట్ల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు దళిత సామాజిక వర్గానికి చెందిన బి.ఆర్ గవాయి మీద దాడికి పాల్పడ్డ వ్యక్తిపై ఇప్పటికి కేసు ఎందుకు నమోదు చేయడం లేదని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి జంగయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొమ్ము చెన్న కేశవులు ప్రశ్నించారు దాడి జరిగి దాదాపు పది రోజులు కావస్తున్న కేసు నమోదు చేయకపోవడం దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయకపోవడం చాలా బాధాకరమని అన్నారు చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇన్చార్జి తాసిల్దార్ తిలక్ రెడ్డి కి అందజేశారు ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య గువ్వల చెన్నయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు మండల కన్వీనర్ అడ్డాకుల పవన్ కళ్యాణ్ మాదిగ గువ్వల యాదగిరి గాలెన్న గొల్ల బుడ్డయ్య ఆంజనేయులు కురుమూర్తి మాదిగ కురుమయ్య తిరుపతి మాదిగ వెంకట్ రాములు మాదిగ మన్యం మాదిగ తదితరులు ఉన్నారు.

## రైతులు ఉచిత టీకా కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకోవాలి
### పశు వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక



**లింగాల, సూర్యన్యూస్:** టీక వేయడంతో పశువులకు, మూగ జీవులకు వ్యాధి నిరోధించవచ్చని పశు వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తకుంటపల్లి గ్రామంలో పశువులకు, బర్రెలు, ఆవులు, దూడలకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి పెద్ద పశువులలో కనిపించే ప్రధాన వైరల్ వ్యాధి, ఈ వ్యాధి పశువుల నోటిలో, కాళ్ళ వద్ద పుండ్లు ఏర్పడడానికి దారి తీస్తుందని తెలిపారు. దీని ఫలితంగా పాలు ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోవడం,పశువులకు శక్తి తగ్గిపోవడం, రైతులకు ఆర్థిక నష్టాలు కలగడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి డైరీ పరిశ్రమలపై ప్రభావం చూపే ప్రధాన వ్యాధిగా గ్రహించ బడుతుందని తెలిపారు. వ్యాధి లక్షణాలను వివరిస్తూ గాలికుంటు వ్యాధి సోకిన పశువులు, బక్కచిక్కి అల్సర్ బారినపడతాయన్నారు. రెండు నుంచి ఆరు రోజుల వరకు జ్వరం ఎక్కువగా ఉంటుందన్నారు. నోరు, పెదాలు, నాలుకతో పాటు కాళ్ల గిట్టల మధ్య పుండ్లు, ఏర్పడతాయన్నారు. మేత, నీరు సరిగా తీసుకోవని, వ్యాధి నిరోధక శక్తి తగ్గి పశువులు, దూడలు చనిపోయే ప్రమాదం కూడా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో వ్యాధి పశువులకు ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించాలని సూచించారు. వ్యాధి సోకిన పశువులను ఇతర పశువులకు దూరంగా ఉంచాలన్నారు. వారానికి ఒకసారి కొట్టంలో సున్నం చల్లి క్రిమికీటకాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. పశువులు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. రైతులు పశువుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ నెల 15 నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభించామని. షెడ్యూల్ ప్రకారం నవంబరు 14 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లోని పశువులకు ఉచితంగా టీకాలు వేస్తామని ఇట్టి అవకాశాన్ని రైతులు, పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మేకలు, గొర్రెలు, పశువులకు ఎలాంటి వ్యాధులు సోకినా పశువైద్య సిబ్బందికి సమాచారం అందించాలన్నారు.

## పెద్దకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

- చీఫ్ జస్టిస్‌పై దాడి ఎమ్మార్పీఎస్ ఆగ్రహం!
- దళితులపై దాడులు సహించం ఎమ్మార్పీఎస్ హెచ్చరిక
- డిమాండ్లతో కూడిన వినతి పత్రం తాసిల్దార్ శ్రీనివాసులకు అందజేత



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయిపై బూటు విసరడానికి ప్రయత్నించిన అడ్వకేట్ రాకేష్ కిషోర్‌ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్దకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరిన కార్యకర్తలు ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ చీఫ్ జస్టిస్‌పై దాడి చేయడం సుప్రీంకోర్టు వ్యవస్థపైనే దాడి చేసినట్లేనని తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన అడ్వకేట్ రాకేష్ కిషోర్‌ను కఠినంగా శిక్షించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దళితులు, ఎస్సీ ఉపకులాలు, ఎస్టీలపై దాడులు చేస్తే భరించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కదిరిపాడు నరసింహ, సీనియర్ నాయకులు దండు వెంకటయ్య, హనుమంతు, ఏసేపు, చెంది వెంకటస్వామి, మండల ఉపాధ్యక్షుడు శీను, వంగూరి అశోక్, బేడ బుడగ జంగం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నిండిగొండ కృష్ణయ్య, సిద్ధార్థ, బాల మషన్న, మారేడు దీన్నె సురేష్, మరికల్ గ్రామ అధ్యక్షుడు స్వామి, జానీ, శ్రీను వాసులు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తబల యాదగిరి, చిన్నకొత్తపల్లి ఏబిలు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడి అనాగరిక చర్య

- ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, మండల ఇంచార్జి బత్తిని పరమేష్
- దాడికి ఖండిస్తూ నిరసన ర్యాలీ, తాసిల్దార్ వినతి పత్రం అందజేత



**లింగాల, సూర్య న్యూస్:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి అక్టోబర్ 7న బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడం అనాధికమని, ప్రజాస్వామ్య స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఉన్నదని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, మండల ఇంచార్జి బత్తిని పరమేష్ మాదిగ అన్నారు. శుక్రవారం యంఆర్పియస్, యంయస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజే గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టి అనంతరం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భాంతికి గురిచేసిందన్నారు. దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిజేసిందన్నారు. అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారన్నారు. దళితుడైన బిఆర్ గవాయి గారు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేక పోతున్నాయని, అందుకే అహంకారపూరితంగా ఈ దాడికి తెగబడ్డారు దాడికి పాలు పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోయం ఆర్పియస్ జిల్లా కార్యదర్శి,లింగాల మండల ఇంచార్జ్. బత్తిని పరమేష్ మాదిగ,యం యస్పి జిల్లా ఉపాధ్యక్షులు కడ్తాల అర్జున్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పాపకంటి బాబు,పరమేష్ బాబు, గణేష్ విశ్వనాథ్, ఈశ్వర్, కృష్ణయ్య, పుల్లయ్య, నాగరాజు, ముత్యాలు, వెంకటయ్య లక్ష్మణ్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి : ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ



**పెద్దమందడి సూర్య న్యూస్ :** భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై బూటు విసిరి దాడికి పాల్పడ్డ వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ డిమాండ్ చేశారు. పెద్దమందడి తహసిల్దార్ కార్యాలయం ముందు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా నిరసన ప్రదర్శనను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొమ్ము చెన్నకేశవులు మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు. గవాయ్ స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడిందని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈ దేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు . ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని , వెంటనే కేసు నమోదు చేయాలని అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిందితుని అరెస్ట్ చేసేంతవరకు, దళితులకు రక్షణ కల్పించేంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. మందకృష్ణ మాది పిలుపు మేరకు అక్టోబర్ 27న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్నయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు , వెంకట్ రాములు మాదిగ అల్వాల గ్రామ అధ్యక్షులు, మన్యం, మహేష్ జర్నలిస్టు, బాజశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజ్యాంగబద్ధంగా 9వ షెడ్యూల్లో చేర్చి 42 శాతం రిజర్వేషన్ పెంచాలి.
## బిజెపి పార్టీ ద్వంద వైఖరి వీడాలి.
## సిపిఎం మండల కార్యదర్శి ఎం శంకర్ నాయక్.




**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండల కేంద్రంలో బీసీలకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ గవర్నర్కు పంపిస్తే ఆమోదం తెలపకుండా నిర్లక్ష్యం చేయడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. ఆరు నెలల కింద రాష్ట్రపతి కి కూడా పంపిస్తే ఆ ఫైల్ ని తొక్కి పెట్టారని దీనికి కారణం కేంద్ర బీజేపీ ప్రభుత్వమే అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం శంకర్ నాయక్ అన్నారు.బల్మూరు మండల కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాజ్యాంగబద్ధంగా 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్ కల్పించాలని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. రిజర్వేషన్ పై అఖిలపక్ష పార్టీలతో సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాబర్, ఆంజనేయులు, భారీ మామ్, గడేల తిరుపతయ్య, రాజు, భాష నాయక్, చంద్రశేఖర్ రాజు, తదితరులు ఉన్నారు.

## నేటి బిసి బంద్‌కు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సంపూర్ణ మద్దతు
## బందును విజయవంతం చేయాలని అన్ని సంఘాల నాయకులకు, కార్యకర్తలకు పిలుపు



**జడ్చర్ల సూర్య :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాలు నేడు తెలంగాణ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బిసి వర్గాల హక్కుల సాధనలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. బిసి వర్గాల అభ్యున్నతి, రాజకీయ ప్రాధాన్యం, సామాజిక న్యాయం కోసం ఈ బంద్ చారిత్రాత్మకంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, జడ్చర్ల నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సీపీఎం పార్టీ నాయకులు ముందస్తు అరెస్టు




**మాగనూర్ సూర్య న్యూస్ :** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వమే ఆరు నెలలైనా బిల్లును ఆమోదించకుండా అడ్డుపడుతూ బీసీలను మోసం చేసిందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్ అడ్డుకుంటున్న బిజెపి వైఖరిపై చెల్లో రాజభవన్ బయలుదేరిన సిపిఎం నాయకులను శుక్రవారం మండలంలోని పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనే ఉన్న ఆర్డినెన్స్ తీసుకురావాలని చెప్పేసి ఆర్డినెన్స్ తీసుకొస్తే ఆమోదించడం లేదని హైకోర్టు స్టే ఇచ్చిందని వాపోయారు. తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసినప్పటికీ శాస్త్రీయబద్ధంగా ఉన్న కేంద్ర బిజెపి అడ్డుపడటంపై బిజెపి నాయకులను బీసీలు గుర్తుంచుకోవాలని కోరారు. ముఖ్యంగా 18 తారీకు నాడు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బందు పిలుపిచ్చిన్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం బిసిలపై చిత్తశుద్ధి ఉంటే 42శాతం బిసి రిజర్వేషన్లను అమలుపరచలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరెస్ట్ అయిన వారిలో సిపిఎం పార్టీ నాయకులు బాలరాజు, నరేష్ నరసింహులు ,ఉన్నారు.

## నేటి బీసీ బంద్ కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** బీసీల 42 శాతం రిజర్వేషన్ కొరకై బీసీ నాయకుల ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణపేట మండల అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆర్ .సదాశివారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ఈ బంద్ కు మద్దతు తెలిపి సంఘీభావం తెలపాలని కోరారు.

## క్రీడాకారులను సన్మానించిన విశ్రాంత పిఈటి బి గోపాలం



**మక్తల్ సూర్య న్యూస్ :** క్రీడాకారులను విశ్రాంత పీఈటి బి గోపాలం శుక్రవారం సన్మానించారు. సెప్టెంబర్ 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో జరిగిన 44వ, జూనియర్ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో రాష్ట్రంలోని 32 జిల్లాలు పాల్గొనగా,నారాయణపేట జిల్లా బాలుర జట్టు సి. గ్రూపులో రన్నర్ గా నిలవడానికి పట్టణ కేంద్రంలోని సాయి జ్యోతి ఉన్నత పాఠశాల బాలురు యు.మల్లేష్, డి.రమేష్ జట్టులో పాల్గొని, క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జిల్లా జట్టు గెలవడానికి కృషి చేసినారు. సాయి జ్యోతి ఉన్నత పాఠశాల క్రీడాకారులకు శుక్రవారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ గోపాల్ రెడ్డి, పిఈటి అనిత సర్టిఫికెట్స్ ,మెడల్స్ అందజేసి ఘనంగా సన్మానించి, అభినందించారు. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మా విద్యార్థులకు క్రీడారంగంలో పూర్తి సహకారం అందిస్తామని, క్రీడల వలన మానసిక ఉల్లాసము సంపూర్ణ ఆరోగ్యము కలుగుతాయని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రశంసా పత్రాలు పొందిన విద్యార్థులను అందుకు కృషి చేసిన పిఈటి అనితను రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్య ఆంజనేయులు, ఎస్ .రమేష్ కుమార్ ,పాఠశాల హెచ్ఎం వెంకటయ్య, చైర్మన్ నర్సింలు, వైస్ ప్రిన్సిపల్ గోపాల్ రెడ్డి ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు అభినందించారు.

## తెలంగాణలో బిసి రిజర్వేషన్ల పెంపుదలను అమలుచేయాలి
## పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : పెద్దింటి రామకృష్ణ



**దామరగిద్ద సూర్య న్యూస్ :** రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును గవర్నర్, రాష్ట్రపతి ఆమోదించనీ వైఖరిని నిరసిస్తూ జి ఓ నంబర్ 9 ఆర్డినెన్సుపై రాష్ట్ర హైకోర్ట్ స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రలోని బీసీ సంఘాలు ఐక్యంగా అక్టోబర్ 18 న రాష్ట్ర బంద్ కు పిలుపు ఇచ్చాయి. ఈ బందు కార్యక్రమాన్ని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) తెలంగాణ రాష్ట్ర కమిటీ బలపరుస్తూ మద్దతు నిస్తున్నది. బందులో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దింటి రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి మధు, జిల్లా నాయకులు మహేష్, తాయప్ప, రాజు, మల్లేష్,హనుమంతు, శ్రీను ,వెంకటేష్,తాయప్ప, తరుణ్, నరసింహ, శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ బి.ఆర్. గావాయ్‌పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలి



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** భారత సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గావాయ్‌పై జరిగిన దాడిని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) తీవ్రంగా ఖండించింది. దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠిన శిక్ష విధించాలని కోరారు. ఊట్కూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండన్ బాలప్ప, జిల్లా ఇంచార్జ్ మంద నరసింహులు, సామాజిక కార్యకర్త నారాయణ, మండల ఇంచార్జ్ వెంకటేష్ తదితరులు శుక్రవారం తహసిల్దార్ చింత రవి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ బి.ఆర్. గావాయ్ బెంచ్‌లో వాదనలు జరుగుతున్న సమయంలో రాకేష్ కిషోర్ షూ విసరడం అనాగరికమైన చర్య. ఇది వ్యక్తిగత దాడి మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య స్ఫూర్తి, రాజ్యాంగంపై దాడి. రాజ్యాంగ విలువలను కాపాడుతూ న్యాయవ్యవస్థ ప్రతిష్టను నిలబెట్టిన బి.ఆర్. గావాయ్ చీఫ్ జస్టిస్‌గా వ్యవహరించడం ఆధిపత్య వర్గాలకు జీర్ణించుకోలేక ఈ దాడి జరిగిందని వారు అన్నారు. దాడి చేసిన వ్యక్తిని చట్టపరంగా శిక్షించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సుప్రీంకోర్టు పరిధిలో కఠిన చర్యలు తీసుకోవాలని, కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తగు బాధ్యత వహించాలని ఎమ్మార్పీఎస్ నేతలు డిమాండ్ చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ దళిత ఆత్మగౌరవ నిరసన కార్యక్రమంలో భక్కి తిమ్మప్ప, కథలపొల్ల తిమ్మప్ప, ఎల్లప్ప, అజయ్ తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బందుకు సంపూర్ణ మద్దతు సేవాలాల్ సేన



**గోపాలపేట సూర్య :** బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు అగ్రవర్ణ నాటకాల బహిర్గతం అయిందని సేవాలాల్ సేల్ జిల్లా అధ్యక్షులు తెలిపారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించేందుకు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలని కోరారు.

## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తీ మృతి





**రాజోలి సూర్య న్యూస్:** ట్రాక్టర్ వాటర్ ట్యాంక్ ను తీసుకువస్తుండగా ట్రాక్టర్ బోల్తా పడి అక్కడికక్కడే మరణించిన ఘటన చోటు చేసుకుంది వివరాల్లోకి వెళి తే రాజోలి మండల కేంద్రము లో పింజరి నడిపి శాలు(48) వ్యవసాయకూలి గా జీవనం సాగిస్తున్నాడు శుక్రవారం మధ్యాహ్నం ట్రాక్టర్ వాటర్ ట్యాంక్ ను తీసుకువస్తుండగ ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది ఈ ఘటనలో శాలు అక్కడికక్కడే మరణించాడు ఈ ఘటనతెలిసి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అపాయంలో ఉన్న ఉపాధ్యాయుడిని రక్షించిన పోలీసులు

**రాజోలి సూర్య న్యూస్:** కర్నూలు నుండి రాజోలికి వస్తూ డ్యాం పై ప్రమాదానికి గురైన ఉపాధ్యాయుడిని పోలీసులు రక్షించిన పోలీసులు వివరాల్లోకి వెళ్తే కర్నూల్ నుంచి వర్షంలో తడుస్తూ వస్తున్న ఉపాధ్యాయుడు జె. ఈశ్వరయ్య డ్యాం మీద కూడా వర్షం వస్తూ ఉంది.రోడ్డు బురుదగా ఉండడం చేత గంగమ్మ గుడి దాటిన తరువాత బైక్ జారీ డ్యామ్ కరకట్ట మీదుగా నీళ్లలోకి వెళుతూ కంప చెట్లకు అడ్డంగా పడి ఆగింది. రెండు మీటర్లు ఉంటే నీటిలో పడిపోయేవాడు. అప్పుడ అతడు ముళ్ళకంపలో ఇరుక్కు పోయాడు. అతడి కాలు మోటార్ సైకిల్ కిందఇరుక్కుపోయింది. చాలా కష్టపడి బ్యాగ్ ని తెంపి అందులో ఫోన్ తీసుకొని, రాజోలి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గారికి ఫోన్ చేశాడు. సబ్ ఇన్స్పెక్టర్ గారు వెంటనే స్పందించి వారి సిబ్బందితో వచ్చి, 8.40.%జూ.ఎ% ఈశ్వరయ్య కు సహాయం చేశారు. మోటార్ సైకిల్ ను ముండ్ల కంపనుంచి డ్యాం పైకి తెచ్చి స్టార్ట్ చేసి ఇచ్చారు. నేను ఫోన్ చేసిన వెంటనే స్పందించి నాకు సాయం చేసి, డ్యామ్ లో కంప చెట్లలో ఉన్న, పడిపోయిన నా మోటార్ సైకిల్ ను సబ్ ఇన్స్పెక్టర్ గోకరి సార్, మరియు 3 గురు కానిస్టేబుల్స్ , పైకి లాగి నా మోటర్ సైకిల్ నాకు ఇచ్చారు. వర్షంలో కూడా నాకు సాయం చేసిన పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గోకారికి, వారి సిబ్బంది లక్ష్మన్న, ప్రహ్లాద రెడ్డి, మొదలగు వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అంటూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు

## నేటి బందు కు అఖిల భారత యాదవ మహాసభ సంపూర్ణ మద్దతు.

### - రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీర్ యాదవ్ పిలుపు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** అసలైన బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు రాష్ట్రంలోని బీసీ సంఘాల జయింట్ యాక్షన్ కమిటీ జాగృతి బీసీ సేన ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర బందు కు పార్టీలకతీతంగా సంపూర్ణ మద్దతు తెలపాలని అందుకోసము యాదవుల తరపున అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర శాఖ కూడా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని తెలిపినారు. అంతేకాకుండా ఈ బందులో రాష్ట్రంలోనిముఖ్యంగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో నారాయణపేట జిల్లా వ్యాప్తంగా యాదవులందరూ కూడా పార్టీలకతీతంగా పూర్తిస్థాయిలో ఈ బందులో జయప్రదం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## 42% బీసీల వాటా దక్కాలే....

### నేటి బీసీ బంద్ ను విజయవంతం చేయాలి...



**వంగూరు సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కేటాయించాలని బీసీ సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. శుక్రవారం వంగూరు మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ సంఘాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నేటి బీసీ బందు గురించి బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకు బీసీలకు దక్కాల్సిన 42% వాటాను దక్కించుకునేందుకు పురవీధుల గుండా తిరుగుతూ కిరణంషాప్ యజమానులు బందుకు సహకరించాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శనివారం నిర్వహించే బీసీ బందును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ బందును విజయవంతం చేసేందుకు వివిధ పార్టీలలో కొనసాగుతున్న బీసీ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కలిసికట్టుగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నేటి బంద్ విజయవంతం చేయండి

### -అఖిల పక్షం నాయకులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి తెలంగాణ బీసీ బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు బీసీ నేత , బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ , టిడిపి పట్టణ అధ్యక్షులు గోపాల్ , మాస్ లైన్ పార్టీ టౌన్ కార్యదర్శి కెంచ్ నారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ బీజేపీ నాయకులు రఘువీర్ యాదవ్ ,బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నారాయణపేట ప్రెస్ క్లబ్ లో సమావేశంలో మాట్లాడుతూ పార్టీల అతీతంగా రేపు జరగబోయే బీసీ బంద్ ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు, ప్రజలందరూ యువకులు ప్రతి ఒక్కరు బీసీ బంద్ కు సహకరించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు బీసీ రిజర్వేషన్లు 42% సాధించేవరకు పోరాటం కొనసాగుతుందని దీంట్లో ప్రతి పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు బోయ లక్ష్మణ్ బిసి జాగృతి సేన జిల్లా అధ్యక్షులు ఎల్ల కుర్మయ్య, పిడి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు వెంకట్ రాములు, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి, సోఫీ మజార్ అస్మాన్, మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి బి.నరసింహ, మాస్ లైన్ పార్టీ నాయకులు రఫీ పాల్గొన్నారు.

### మా బి.సి.లకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

### ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజ్ సరాఫ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జనాభా ప్రాతిపదికన బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నారాయణపేట జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.అందుకోసం ఈ నెల 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలి ముదిరాజ్ బంధువులకు,బి.సి.లకు పిలుపు నిచ్చారు.బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం న్యాయమైన డిమాండే, పోరాటానికి అందరి మద్దతు కావాలని కోరుతున్నాం అన్నారు. బీసీలకు రావాల్సిన న్యాయమైన రిజర్వేషన్ల వాటా సాధనలో రాజకీయ పార్టీలకు అతీతంగా ముదిరాజ్ కులం,బి.సి.లు అందరు శ్రమించాలని అన్నారు. అడ్డంకులన్నిటిని అధిగమించే విధంగా పార్లమెంట్ లో చట్టం అయ్యేలా కేంద్ర ప్రభుత్వం తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. ప్రత్యేకంగా నారాయణపేట జిల్లా ముదిరాజ్ సోదరులు తెలంగాణ బంద్ లో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయించాలని కోరారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు : షి టీమ్ పోలీసులు




**దామరగిద్ద సూర్యన్యూస్:** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలు, అమ్మాయిలను ఎవరైనా వేధిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని షీ టీం పోలీసులు హెచ్చరించారు. శుక్రవారం రోజు దామరగిద్ద మండల పరిధిలోని క్యాతన్ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు, డయల్ 100 తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, చెనప్ప, కవిత, జ్యోతిలు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అమ్మాయిలను, మహిళలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గుడ్ టచ్ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమగా అలింగణం చేసుకోవడం, గురువులు విద్యార్థుల తల మీద లాలనగా చేతులు పెట్టడం, స్నేహితులు హై-ఫై ఇవ్వడం. అలాగే బ్యాడ్ టచ్ అంటే ఇది బాలుడికి/ బాలికకు అసహజంగా, భయంగా, అపరాధ భారంగా అనిపించవచ్చు ఇది ప్రమాదకరమైనదిగా భావించాలి. ఎవరైనా ప్రైవేట్ భాగాలను అనవసరంగా తాకడం, ఒత్తిడి చేస్తూ అతుక్కోవడం లేదా ముద్దు పెట్టడం, ఒంటరిగా ఉండమని బలవంత పెట్టడం, హామీలతో లేదా బహుమతులతో ఆకర్షించడం స్పర్శకు ఒప్పించేం ప్రయత్నించడం. సెల్ఫోన్లో అశ్లీలంగా, ఫోటోలు వీడియోలు చూపించడం పిల్లలు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు గుర్తించుకోవాల్సిన విషయాల గురించి నా శరీరం నా సొంతం ఎవరు అనవసరంగా తాకకూడదని గుర్తుంచుకోవాలి. ప్రైవేట్ భాగాలు నచ్చని స్పర్శపై ఐ యాం నాట్ కంఫర్టబుల్ అని ధైర్యంగా చెప్పాలి. వెంటనే నమ్మదగిన పెద్దలకు తల్లిదండ్రులకు టీచర్కు పోలీస్ వారికి తెలియజేయాలి. ఒంటరిగా ఉండవద్దు ఎవరైనా గుప్తంగా మాట్లాడమంటే నిరాకరించాలి. ఈ విషయాలను విద్యార్థినిలు తప్పకుండా గుర్తుంచుకోవాలని షి టీమ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా పరిధిలో ఎవరికైనా ఇలాంటి సంఘటనలు ఎదురైతే నారాయణపేటపేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి లేదా డయల్ 100, 112 కి సమాచారంలి ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు 42% రిజర్వేషన్ లు కేటాయించాలి



**మదనపురం సూర్య:** సిపిఎం పార్టీ మదనపురం మండలం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ ల పై కేంద్ర బీజేపీ వైఖరి అప్రజాస్వామికం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్ దగ్గరికి పంపగా బిల్లును పెండింగ్లో పెట్టడం చాలా దురదృష్టకరం బీజేపీ వైఖరి %దీఁజ% లను అణగారిన ప్రజల నోటికాడి ముద్ద లగేస్తోంది. బిసి లకు 42% రిజర్వేషన్ లు కేటాయించాలని సి పి యం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42% రిజర్వేషన్స్ కేటాయించాలని సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మదనపురం మండల కార్యదర్శి వెంకటరావులు మాట్లాడుతూ. తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ తో పాటు గుర్తింపు కలిగిన అన్ని రాజకీయ పార్టీలు బి సి లకు 42% రిజర్వేషన్స్ కేటాయించాలని మద్దతు తెలియజేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయటం జరిగింది. తీర్మాన కాఫీని రాష్ట్ర గవర్నర్ కి పంపించడం జరిగింది. మూడు నెలలు అయినా రాష్ట్ర గవర్నర్ బిల్లుపై ఎలాంటి స్పందన తెలుపకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కమిషన్ బిసి లకు 42% రిజర్వేషన్స్ కేటాయిస్తూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. అన్ని రాజకీయ పక్షాలు సంతోషాన్ని వెలిబుచ్చాయి నామినేషన్ల పర్వం మొదలవుతున్న క్రమంలో హైకోర్టు జోక్యం చేసుకొని గవర్నర్ దగ్గర ఉన్న బిల్లుని సాకుగా చూపుతూ ఎన్నికలు జరగకుండా స్టే విధించడం దుర్మార్గమం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి బిల్లును ఆయా రాష్ట్ర గవర్నర్లకు పంపిన గవర్నర్లు మూడు నెలలు వరకు ఎలాంటి రెస్పాండ్ కాకపోతే ఆ బిల్లు చట్ట రూపంలోకి వస్తుందని తీర్పు చెప్పడం జరిగింది. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నుండి జనాభా లెక్కలు చేయకపోవడంతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అగ్రవర్ణాల పేదలు దేశ జనాభా ఎంత అని తేలకపోవడంతో రిజర్వేషన్ల ప్రక్రియ అలాగే ఉండిపోయింది 2011 కానుంచి దేశంలో జనాభా పెరిగింది. పెరిగిన జనాభా ప్రాత్పాదికన రిజర్వేషన్ల పెంపు జరగాలి అది పార్లమెంటులో చర్చ జరిగి బిల్లు రూపంలో ఆమోదించుకొని చట్టం చేయాలి అధికారంలో ఉన్న పార్టీ పార్టీ అణగారిన వర్గాల ప్రజలకు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు పెంచే వైఖరిలో స్పష్టమైన వైఖరి ప్రదర్శించకపోవడంతో ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని స్థానిక సంస్థల్లో 42%బీసీ ల రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ రాబోయే కాలంలో బీసీ ల 42% రిజర్వేషన్ల సాధనకై %ఙూబీ% పార్టీగా మద్దతిస్తూ బీసీ సంఘాలు అన్ని సామాజిక లౌకిక రాజకీయ వామపక్ష పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు మండల కార్యదర్శి వెంకటరాములు. సిపిఎం మండల నాయకులు మనీ వర్ధన్. చిరంజీవి. చెన్నయ్య. సత్యనారాయణ. వెంకటేష్. సుధాకర్. మొగిలి మేస్త్రి రాములు... తదితరులు. కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు జరగబోయే బి సి బంద్ కార్యక్రమానికి రాజకీయ పార్టీల పక్షాన సంపూర్ణ మద్దతు



**కొత్తకోట రూరల్ సూర్య:** కొత్తకోట మున్సిపాలిటీలో శనివారం రోజు జరగబోయే బీసీ బంద్ కార్యక్రమం విజయవంతం చేయాలని నేడు కొత్తకోట మండల కేంద్రంలో బంద్ కు సంపూర్ణ మద్దతుగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ర్యాలీ ని ఉద్దేశించి గౌనికాడి రాములు యాదవ్ బీసీ కులాల ఐక్య వేదిక కన్వీనర్ మాట్లాడుతూ....గౌరవ సుప్రీంకోర్టులో సానుకూల నిర్ణయం వచ్చేలా అడ్డంకులన్నిటిని అధిగమించే విధంగా అవసరమైతే పార్లమెంట్ లో చట్టం అయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం తన వంతు పాత్ర పోషించాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఈ విషయంలో అభినందిస్తున్నాం. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కూడా బీసీల జనాభా కనుగుణంగ రిజర్వేషన్లను కల్పిస్తూ అక్కడి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది ఆ విషయం కూడా ప్రస్తుతం సుప్రీంకోర్టులోనే ఉంది. బీసీల స్థితిగతులపై పరిపూర్ణ అంశాలతో రిజర్వేషన్లు కేటాయించిన ప్రాధాన్యతను వివరించే 15000 పేజీలతో కూడిన ఫైల్ ను మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకందించింది.కావున కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన రిజర్వేషన్ల వాటాకు మద్దతుగా గౌరవ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చే విధంగా బి జె పి పెద్దలు చొరవ తీసుకుని బీసీల 42% రిజర్వేషన్లకు తెలంగాణలో అన్ని పార్టీల, సంఘాల సంపూర్ణ మద్దతు ఉన్నందున బిజెపి పెద్దలు కూడా అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు మద్దతు ప్రకటించారు. కావున బి జె పి రాష్ట్ర పెద్దలు గౌరవ సుప్రీంకోర్టులో ఎలాంటి అడ్డంకి లేకుండా తమ వంతు పాత్ర పోషించాలి అని తెలిపారు. సుప్రీంకోర్టులో ఏదైనా అవరోధం ఏర్పడిన పార్లమెంట్లో చట్టం తీసుకువచ్చి తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ పెద్దలు 42%బి సి ల రిజర్వేషన్ల సాధనలో భాగస్వామ్యమై తమ చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. రేపటి బంద్ లో విద్యార్థులు ఉద్యోగులు కార్మికులు విద్యాసంస్థల యజమానులు వ్యాపార సముదాయల నిర్వహకులు ప్రజలు రేపటి బంద్ ను సంపూర్ణంగా విజయవంతం చేయడానికి సహకరించాలని కోరడమైనది. ఈ కార్యక్రమం లోబీచుపల్లి యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వామన్ గౌడ్ టిఆర్ఎస్ భరత్ భూషణ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు కొత్తకోట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వేశ్వర్ మాజీ జెడ్పిటిసి గంగాధర్ ముదిరాజ్ హోటల్ కురుమూర్తి భాస్కర్ శ్రీనివాస్ రాజమౌళి కృష్ణ గౌడ్ బాలకొండయ్య కిషన్ నాయక్ శ్రీను గాడిలా ప్రశాంత్ హెూటల్ రాములు పెద్ది బాలయ్య రాజమౌళి తిరుపతి బాలరాజు యాదవ్ బాలరాజ్ గౌడ్ రాచాల వెంకటేష్ వివిధ రాజకీయ పార్టీల లోని నాయకులు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నేటి బీసీ బంద్ కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు





**మద్దూరు సూర్య న్యూస్ :** బీసీల 42 శాతం రిజర్వేషన్ కొరకై బీసీ నాయకుల ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి సూచన మేరకు ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నరసింహా, పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ బంద్ కు మద్దతు తెలిపి సంఘీభావం తెలపాలని కోరారు.

## తెలంగాణ బందును విజయవంతం చేయండి.



**కోస్గి సూర్య న్యూస్:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని జరుగుతున్న పోరాటంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య,మరియు బీసీ సంఘాల పిలుపుమేరకు శనివారం తెలంగాణ బంధు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొడంగల్ తాలూకా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్ కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలు ఆడుతూ బీసీలను అనగదొక్కుతున్నారని అన్నారు. పార్లమెంటులో బిల్లు ఆమోదింప చేసి చట్టంలోని 9వ షెడ్యూల్లో చేర్చి భారత రాష్ట్రపతి ఆమోదంతో బీసీలకు 48% రిజర్వేషన్లను వెంటనే ఆమోదించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ ప్రధాని నరేంద్ర మోడీ బీసీల ఓట్లను దండుకొని అగ్రవర్ణాల్లోని పేదలు 2 శాతం ఉంటే 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అన్నారు. బంధుకుఅన్ని రాజకీయ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు విద్యార్థి సంఘాల నాయకులు పూర్తి మద్దతు ప్రకటించాలని ఆయన కోరారు.

## నేటి తెలంగాణ బంద్ ను విజయవంతం చేయండి
### - బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడెమోని నర్సింహులు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** నేడు(శనివారం)సంపూర్ణ తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాడెమోని నరసింహులు,మండల పరిధిలోని బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్లను అమలు చేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు,జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి డా.లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు,నేడు మండల పరిధిలోని బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో మండల కేంద్రానికి ఉదయం 9గంటలవరకు చేరుకొని,తెలంగాణ సంపూర్ణ బంద్ ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బీసీ సంఘాల బందుకు బీజేపీ మద్దతు



**కోస్గి సూర్య న్యూస్:** ఈనెల 18 న బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ బందుకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని కొడంగల్ నియోజకవర్గ కోకన్వీనర్ కోటకొండ రాము అన్నారు. శనివారం పార్టీ కార్యాలయములో మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకుండా బీసీలను మోసం చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీల కోసం రాజకీయ ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ బీసీ రిజర్వేషన్లు ఎందుకు కల్పించడం లేదని అన్నారు. బీసీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేయడం తగదని అన్నారు. శనివారం తెలంగాణ బీసీల బందుకు కొడంగల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సీబీ వెంకటేష్,బీడీల శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అస్మిత కే లో ఇండియా వుమెన్ సిటీ లీగ్

**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్ నగర్ స్పోర్ట్స్ కిట్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నేడు అస్మిత కే లో ఇండియా ఉమెన్స్ సిటీ లీగ్ ని నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లాతో పాటు జగిత్యాల వరంగల్ రంగారెడ్డి హైదరాబాద్ సిరిసిల్ల జిల్లాలనుండి దాదాపు 300 క్రీడాకారులు పాల్గొననున్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు రామాంజనేయులు మహిపాల్ పాల్గొనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

# ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** ఈ వానకాలం సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు ఇబ్బంది లేకుండా సాఫీగా నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో వానాకాలం 2025-26 (ఖరీఫ్ ) ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ వానకాలం ధాన్యం కొనుగోళ్లలో భాగంగా వ్యవసాయ శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,సహకార శాఖలు చర్చించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కువ సంఖ్యలో అవసరం ను బట్టి ఏర్పాటు చేయాలని సూచించారు. సన్నధాన్యానికి, దొడ్డ ధాన్యానికి వేరువేరుగా కౌంటర్ లను ఏర్పాటు చేయాలని,కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా నాణత్య ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చెప్పారు.వ్యవసాయ శాఖ ఆరబెట్టి తాలు,మట్టి శుభ్రపరచి నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యం ను కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చేలా గ్రామాల్లో రైతులకు అవగాహన కలిగించాలని సూచించారు. హార్వెస్టర్ యజమానులతో కూడా సమావేశం ఏర్పాటుచేసి వారికి సూచనలు చేయాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ముందుగానే పౌర సరఫరాల సంస్థ డి. ఎం.తో ఒప్పందం చేసుకుని మిల్లింగ్ సామర్థ్యం మేరకు బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని అన్నారు. మిల్లుల టాగింగ్ ను రైస్ మిల్లర్లతో చర్చించి పక్కాగా చేయాలని,పౌర సరఫరాల అధికారులు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముందే కొనుగోలు కేంద్రాలలో ఫ్లెక్సీ, త్రాగు నీరు,టెంట్,విద్యుత్ సౌకర్యం, అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రం లో ప్యాడి క్లీనర్ లు ఏర్పాటు చేయాలని, గన్ని లు పౌర సరఫరాల సంస్థ సమకూర్చాలని సూచించారు. ట్రాన్స్ పోర్టర్ లు కొనుగోలు కేంద్రం లో ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే లారీలు ఏర్పాటు చేయాలని, లారీల సమస్య రాకుండా ముందే చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతుల నుండి కొనుగోలు కేంద్రం లో తూకం వేసి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుకు కొనుగోలు పత్రం అంద చేయాలని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం ను టాగింగ్ చేసిన మిల్లుకు పంపాలని, ధాన్యం ను దిగుమతి చేసుకోవడంలో రైస్ మిల్లర్ లు జాప్యం చేయవద్దని తెలిపారు. కాగా ఈ సంవత్సరం జిల్లాలో వానకాలం లో 4,60,000 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కానుందని వ్యవసాయ శాఖ అంచనా వేయడం జరిగిందని,స్థానిక వినియోగం,విత్తన తయారీ పోను 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ దాన్యానికి క్వింటలుకు 2389 /-రూపాయలు, సాధారణ రకానికి2369/- రూపాయలు మరియు సన్న ధాన్యం కు 500 రూపాయలు బోనస్ ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు .నవంబర్ మొదటి వారం లో కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానుందని తెలిపారు. అదనపు ఎస్.పి. ఎన్ .బి.రత్నం, జిల్లా పౌరసరఫరాల సంస్థ డి. ఎం . రవి నాయక్ ,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ డి ఆర్ డి ఓ అదనపు పి.డి.శారద , డి సి ఓ శంకరా చారి, ఆర్టీవో రఘు,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్,జిల్లా ఆడిట్ అధికారి టైటస్ పాల్, తూనికలు కొలతల శాఖ అధికారి రవీందర్,కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ చంద్ర శేఖర్ గౌడ్,జిల్లా మార్కెటింగ్ అధికారిని బాలమణి,పౌరసరఫరాల డి.టి. లు, ,ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

## బాణాసంచా విక్రయాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి : జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



**గద్వాల సూర్య న్యూస్ :** దీపావళి పండుగ సందర్భంగా జిల్లా పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పదలచిన వ్యాపారులు పోలీస్ సర్కిల్ అధికారి, ఫైర్ అధికారి మరియు మున్సిపాలిటీ అధికారుల దగ్గర ధరఖాస్తు చేసుకొని ముందస్తుగా అనుమతి పొందవలసిందిగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. దీనికి సంబంధించిన ఇతర వివరాలు మరియు మార్గదర్శకాలు కోసం ఫైర్ మరియు సర్కిల్ పోలీస్ అధికారిని సంప్రదించవలసిందిగా కోరారు. అలాగే ఎటువంటి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు నెలకొల్పిన వారి పట్ల విస్పోటన చట్టం%-% 1884 మరియు నిబంధన %-% 1933 (సవరణ 2008) ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. బాణసంచా దుకాణాదారులు తప్పకుండా పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తును సంబంధిత ఫైర్ మరియు సర్కిల్ పోలీస్ అధికారి గారి కార్యాలయంలో సమర్పించాలి. టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో నెలకొల్పవలెను. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన ఎన్.ఓ.సి సర్టిఫికేటు పొందపర్చాలి. ఒక క్లస్టర్ లో 50 షాపులకు మించరాదు. జనరద్దీగల ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపుల ఏర్పాటు చేయరాదు. జనవాసాలు లేని బహిరంగ ప్రదేశాలలో మాత్రమే టపాకాయల షాపుల ఏర్పాటు చేసుకోవాలి. దుకాణాల సమీపంలో ఇసుక, నీరు, రెండు ఫైర్ఎక్స్ట్రిమిషన్లు ఉంచాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలి. టపాసుల దుకాణానికి నిర్ధేశిత రుసుము చెల్లించి. విద్యుత్, ఫైర్ శాఖతో పాటు మున్సిపల్ శాఖల %చీూజ% అనుమతి తప్పనిసరి. ఈ లైసెన్సులు 3 రోజుల కోసం మాత్రమే వర్తిస్తాయి. 200 లీటర్ల వాటర్ బ్యారల్. నాలుగు ఇసుక బకెట్లు, నీటి బకెట్లను ఏర్పాటు చేసుకోవాలి. దుకాణంలో ల్యాంప్లు, పెట్రోమ్యాక్స్లు పాత కరెంట్ తీగలు ఉంచరాదు. జాయింట్ కేబుల్స్ వాడవద్దు. జనరేటర్ 15 నుంచి 20 దూరంలో ఉండాలి. దుకాణంలో 18 సంవత్సరాల వయస్సు నిండిన వారే పనిచేయాలనే నిబంధనలను పోలీస్ వారు విక్రయాదారులకు సూచించారు.

## సకాలంలో సీపీఆర్ చేస్తే ప్రాణాలను కాపాడవచ్చు : డాక్టర్ రమావత్ సంతోషి





**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) వైద్యాధికారి డాక్టర్ రమావత్ సంతోషి ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ బాలురుమరియు బాలికల పాఠశాలల్లో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసస్సిటేషన్) అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎంఎల్హెచ్పీ సూపర్వైజర్, సిబ్బంది నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రసంగించిన డాక్టర్ రమావత్ సంతోషి మాట్లాడుతూ సకాలంలో సీపీఆర్ చేస్తే ప్రాణాలను కాపాడవచ్చు. అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వ్యక్తికి వెంటనే సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణ రక్షణ సాధ్యమవుతుంది. ఈ విధానం గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండడం అత్యంత అవసరం, అని తెలిపారు. ఆమె విద్యార్థులకు ప్రాక్టికల్ డెమో చూపిస్తూ, సీపీఆర్ విధానం ద్వారా గుండె ఆగిపోయిన వ్యక్తుల్లో రక్తప్రసరణను మళ్లీ చైతన్యవంతం చేయడం సాధ్యమవుతుందని వివరించారు. ఇది సాధారణ ప్రజలందరికీ తెలుసుకోవాల్సిన ప్రాణరక్షణ పద్ధతి, అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ శిక్షణను పొందడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి. ఆరోగ్య సిబ్బంది మాత్రమే కాకుండా సాధారణ ప్రజలూ దీన్ని నేర్చుకోవాలి, అని డాక్టర్ సంతోషి సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్హెచ్పీ సూపర్వైజర్, సిబ్బంది నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల బీజేపీ అధ్యక్షుడు జగదీష్ రెడ్డి ఆదర్యం లో జీ ఎస్ టీ తగ్గింపు పై సమావేశం.



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల బీజేపీ అధ్యక్షుడు జగదీష్ రెడ్డి ఆదర్యం లో జీ ఎస్ టీ తగ్గింపు పై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు హాజరయ్యారు. ఈ విషయమై రామాంజనేయులు మాట్లాడుతూ2.0 సంస్కరణలో పన్నులు తగ్గించి చరిత్రకు నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. రోజువారి జీవనంలో వినియోగించే నూనె పేస్టు సబ్బు షాంపు డైపర్స్ వంటి వాటిపై పన్ను 18%నుంచి 5 శాతానికి తగింపు సామాన్యుడికి తగ్గిన ఖర్చులు పెరిగిన ఆదా చవకైన మిఠాయిలు దుస్తులు వెన్న పన్నీరు రెడీమేడ్ నమ్ముకింగ్స్ బిస్కెట్లు వ్యవసాయంత్రాలు ట్రాక్టర్ టైర్లు బయోపేసి సైట్స్ డ్రిప్స్ ఇరిగేషన్ కోత విత్తన పరికరాలపై జీఎస్టి 12% నుంచి 5% కు తగ్గింపు అన్నదాతకు మరింత ఆసరా తగ్గనున్న విద్య సంబంధిత ఖర్చు మ్యాప్స్ పుస్తకాలు నోట్ బుక్స్ పెన్సిల్స్ పై పన్ను మినహాయింపు వైద్య ఖర్చులతో ఆదా. ధర్మ మీటర్ మెడికల్ ఆక్సిజన్ వైద్య పరీక్షలు కళ్ళద్దాల ధరలు జీవిత బీమా ఆరోగ్య పన్ను రహితం బైక్లు కార్ల పైన పన్నులు తగ్గింపు టీవీలు ఏసీలు మానిటర్లు ప్రాజెక్టులు డిష్ వాషర్ల ధరలు తగ్గింపు వస్తువులు ధరలు పెరగడం సర్వసాధారణం కానీ ధరలు తగ్గడం అనేది చాలా అరుదు పేద మధ్యతరగతి కొనుగోలు చేసే ఎన్నో ఉత్పత్తుల ధరలు తగ్గడం అనేది నభుతో అని చెప్పుకోవచ్చు ప్రజలకు విశేష ప్రయోజనం చేకూరుస్తున్నారు. మోదీ పిలుపుమేరకు మనం స్వదేశీ వస్తువులను పోషించాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా జీఎస్టి కన్వీనర్ అక్కల రమాదేవి అల్లంపూర్ తాలూకా జీఎస్టి కో కన్వీనర్ రాజశేఖర్ శర్మ మలేష్ నరేష్ మోహన్ గౌడ్ నరసింహ కృష్ణ బీచుపల్లి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత



**మదనపురం సూర్య:** మదనపురం మండలకేంద్రం లో తేదీ 17. 10.2025 శుక్రవారం నాడు ఉదయము 8 గంటల సమయంలో ఎరుకలి వెంకటేష్ తండ్రి పేరు చిన్న శాంతన్న రేషన్ బియ్యం ను మహేంద్ర బొలెరో వాహనం నెంబర్ %ూ 07 ఖ+% 8815 లో అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించడానికి ఇంటి ముందర ఆపుకొని ఉన్నాడు. అని నమ్మదగిన సమాచారం రాగా వెంటనే మదనపురం ఎస్ఐ శేఖర్ రెడ్డి సిబ్బంది అక్కడికి వెళ్లి చూడగా బొలెరో వాహనంలో డెబ్బై సంచులు(35 క్వింటాళ్లు) రేషన్ బియ్యం కలవు. వెంటనే జిల్లా పౌర సరఫరా శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా జిల్లా పౌర సరఫరా శాఖ అధికారులు వచ్చి ఇట్టి బియ్యంను పరిశీలించి రేషన్ బియ్యం అని నిర్ధారణ చేసి, పంచనామా చేసి ఇటీ 70 సంచులు (35 క్వింటాళ్లు) బియ్యంను సీజ్ చేసి తదుపరి గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు వచ్చేవరకు భద్రత నిమిత్తం యం ఎల్ యస్ గోదాం కొత్తకోట నందు అప్పజెప్పారు. జిల్లా పౌరసరాఫరా శాఖ అధికారి అయిన పరమేశ డిప్యూటీ తాసిల్దార్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయడమైనది.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా 45 కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు రావు ఓటు వేయొద్దని బిఆర్ఎస్ నాయకులు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారన్నారు. గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్నప్పటి నుండి 9నెలల తరువాత చెక్కులు వచ్చేవి ప్రతి పేదవాడి ఇంట్లో జరిగే శుభకార్యంలో ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని అప్లై చేసుకున్న కొన్ని రోజులకే వారికి చెక్కులు ఇస్తున్నామన్నారు. ఈ ప్రాంతం వ్యవసాయ ఆధారిత ప్రాంతం ఇక్కడ పండించిన పంటను పక్క రాష్ట్రాలకు అమ్ముకునే పరిస్థితి గత ప్రభుత్వ హయంలో ఉండేది. గత ప్రభుత్వ హయంలో వరి వేస్తే ఊరి అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వరి వేస్తే సిరి అన్నాం కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరువాత గిట్టుబాటు ధర ఇచ్చి పండించిన ప్రతిగింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది ప్రతి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్,ఆర్ఐ బాల్ రాజ్, శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, శివరాం రెడ్డి, రవీందర్, తిప్పయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో ఇద్దరి పిల్లల నిబంధన ఎత్తివేత



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే పోటీకి అనర్హులు అనే నిబంధనను ప్రభుత్వం ఎత్తివేసింది. ఈ నిర్ణయానికి మంత్రి వాకిటి శ్రీహరి చొరవ కారణమని స్థానిక ప్రజా వర్గాలు అభినందిస్తున్నాయి. గత ప్రభుత్వ కాలంలో అమల్లో ఉన్న ఈ నిబంధన కారణంగా అనేక మంది సామాజిక సేవకులు, ప్రజా ప్రతినిధులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయలేక అర్హులుగా మిగిలిపోయేవారు. ఈ అంశాన్ని ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి ప్రస్తావించి, ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేస్తున్న ఈ నిబంధనపై పునరాలోచన చేయాలని కోరారు.మంత్రివర్యుడి చొరవతో ప్రభుత్వం ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేయాలని నిర్ణయం తీసుకోవడం, గ్రామీణ ప్రజలకు, ప్రజా ప్రతినిధులుగా ఎదగాలనుకునే వారికి ఎంతో ఊరటనిచ్చింది.ఈ సందర్భంగా ఊట్కూర్ మండల భూ నిర్వాసిత సంఘం నాయకులు ఎం. గోపాల్ రెడ్డి, బి.కె.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలకృష్ణారెడ్డి, మచ్చిందర్ రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, ధర్మరాజు తదితరులు శుక్రవారం మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి అభినందనలు తెలిపారు.

# నేడు బిసి బందును విజయవంతం చేయాలి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 18న తలపెట్టిన బీసీ బంద్ ను విజయవంతం చేయాలని అఖిలపక్ష పార్టీల నాయకులు కోరారు, తెలకపల్లి అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ ,బీసీ కుల సంఘాలు ఆధ్వర్యంలో ఐక్య వేదిక సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యుడు మొగిలి నిరంజన్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనకై అన్ని రాజకీయ పార్టీల కు చెందిన జేఏసీ పిలుపు మేరకు బీసీ బంద్ విజయవంతం చేయాలని కోరారు, ఈ బంద్ లో బీసీ కులాలు, వర్తక వ్యాపార సంస్థలు, కార్యాలయాలు తదితర సంస్థలు సంపూర్ణ సహకారం అందించాలన్నారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఫోరం జాతీయ అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు యాదయ్య, బాబు సాగర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు విజయలక్ష్మి, రమేష్, దళిత సంఘం నాయకులు కొమ్ము ఆనంద్, కొమ్ము పర్వతాలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిరుపతయ్య మేరే శ్రీను, ఎత్తపు రవి, మల్లా చారి, లక్నవరం రాములు, మైనారిటీ నాయకులు జిలాని, కుర్సీద్, సాయిలు, జీపు శ్రీను తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ను అడ్డుకుంటున్న బిజెపికి వ్యతిరేకంగా పోరాడాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు



**పాలమూరు సూర్య న్యూస్:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, కానీ బీసీ రిజర్వేషన్ బిల్లును, ఆర్డినెన్స్ను అడ్డుకుంటూ నాటకంఆడుతున్న బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రాములు అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ గవర్నర్ను కలిసేందుకు రాజ్ భవన్ వెళ్తున్న సిపిఎం నాయకుల అక్రమ అరెస్టును నిరసిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా బీసీ సంఘాలు అభ్యుదయ వాదులు ప్రజాతంత్ర వాదులు పోరాడాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం నేడు జరిగే బందులో భాగంగా సిపిఎం స్వతంత్రంగా నిరసన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రంలోని బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, బిజెపి తీరుకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష నిర్వహించి పోరాడాలని, బిజెపికి వ్యతిరేకంగా బంధు చేపట్టి ఒత్తిడి తెచ్చేలా నిమిషాలని కోరారు. బిజెపికి వ్యతిరేకంగా నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలాలు పట్టణ కేంద్రాల్లో ధర్నాలు బైక్ యాత్రలు నిర్వహిస్తామని, బీసీ సంఘాలు అభ్యుదయవాదులు ప్రజాతంత్రులు వాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్,ఎన్ కురుమూర్తి, నాయకులు చంద్రకాంత్,రాజ్ కుమార్, ప్రశాంత్, భరత్, గాల న్న శ్రీనాథ్, నందు పాల్గొన్నారు.

## వేరువేరు చోట్ల పలువురు వ్యక్తులు మృతి




**రేవల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలో పలువురు ఒక్కొక్కరు ఒక్కొక్క చోట పడి మృతి చెందినట్లు ఆయా గ్రామస్తుల వ్యక్తులు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం, కొంకలపల్లి గ్రామానికి చెందిన కొంకల సంజీవ (55) భార్య కొడుకు, కూతురున్నారు. హైదరాబాదులో కుటుంబ సభ్యులతో కూలి పనులు చేస్తున్న సంజీవయ్య ఈనెల 15న గ్రామానికి వచ్చారు. బుధవారం సాయంత్రం రేవల్లి మద్యం దుకాణం లో మద్యం సేవించి అక్కడి నుండి పంట పొలాల మధ్య గ్రామానికి వస్తుండగా, అదే గ్రామానికి చెందిన భాష అనే వ్యక్తి పొలం చుట్టూ, కంచెల ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లకు తగిలి అక్కడికక్కడే కింద పడి మృతి చెందాడు. రేవల్లి మండల కేంద్రానికి చెందిన దాసరి శేఖర్ (30) భార్య కూతురు, కుమారుడు ఉన్నారు. ఈనెల 4న అదే గ్రామానికి చెందిన శేఖర్ తో కలిసి గ్రామంలో ఓ ఇంటి నుండి గొర్రెను దొంగలించి, నాగర్ కర్నూల్ లో మటన్ వ్యాపారికి అమ్ముకోవడం జరిగింది. విషయం తెలుసుకున్న కులస్తులు, గ్రామస్తులు వారిద్దరిని మందలించి నష్టపరిహారం కట్టించారు. మరుసటి రోజు శేఖర్ కనిపించకుండా పోయారు. శుక్రవారం మధ్యాహ్నం రేవల్లి బాలరాజ్ పొలం సమీపంలో ఏదో దుర్వాసన వస్తుందని పొలం వ్యక్తి వెళ్లి చూడగా కుళ్ళిపోయిన మృతదేహం కనిపించింది. దీంతో పోలీసులకు గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో నటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహం దగ్గర మద్యం బాటిల్, పురుగుల మందు డబ్బా కనిపించడంతో అనుమాన స్థితిలో మృతిచెందినట్టు ఉందని తెలిపారు. ఎదుల మండలం చెన్నారం గ్రామానికి చెందిన గంగానమోని పర్వతాలు (35) భార్య, ఇద్దరు కూతుర్లున్నారు.పని చేయకుండా మద్యానికి బానిసైన పర్వతాలును అతని తల్లి గురువారం మందలించింది. దానికి మనస్థాపానికి గురైన పర్వతాలు తల్పునూర్ సమీపంలోని డి8 కాల్వ దగ్గర కానుగ చెట్టుకు తాడుతో ఉరి వేసుకొని మృతిచెందడం శుక్రవారం సమీప గ్రామస్తులు గుర్తించడం జరిగింది.ఈ మృతులకు సంబంధించిన విషయాలు పూర్తి తెలియవలసి ఉంది.

## పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షునిగా సురేష్ రెడ్డి ఎన్నిక




**పాలమూరు సూర్య న్యూస్:** భూత్పూర్ పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షునిగా తాటికొండ ప్రాథమిక పాఠశాల సురేష్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ స్థానంలో నున్న బాలరాజు గౌడు గత నెల పదవి విరమణ పదవి విరమణ పొందడంతో ఖాళీ అయింది. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి 9 గంటలకు పిఆర్టియు భవన్లో మండల సర్వసభ్య సమావేశం మండల ప్రధాన కార్యదర్శి పి కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మదన్మోహన్ యాదవ్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి భూత్పూరు మండల అధ్యక్షుని ఎన్నిక ప్రక్రియను సజావుగా పూర్తి చేశారు. ఎన్నికల అధికారులుగా తిమ్మారెడ్డి శ్రీకాంత్ వ్యవహరించారు. ఈ సందర్భంగా భూత్పూర్ పిఆర్టియు టీఎస్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నుకోబడిన సురేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. నాయకులు ఆయన ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇదే సమావేశంలో ఇతర సంఘములో క్రియాశీలక నాయకునిగా పనిచేసిన హన్వ్య తాండ ఉపాధ్యాయుడు లింగం గౌడ్ పి ఆర్టియుటీఎస్లో చేరారు. ఆయనను రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా భూత్పూర్ మండల, జిల్లా శాఖలు లింగంగౌడు కు శాలువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యాదయ్య వివిధ మండలాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యాదయ్య శశిధర్ యాదయ్య., సాయిరాం గౌడ్, ఆంజనేయులు, బాల్ రెడ్డి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైన్స్ ల్యాబ్ ప్రారంభం



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో శు క్రవారం సైన్స్ ప్రయోగశాలను ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్,పీఆర్టీయుటీఎస్ జిల్లా అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆనంతరం ప్రయోగశాల కరదీపికాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రశ్నించడం, పరిశీలన, ప్రయోగం, శాస్త్రీయా ఆలోచన ,నూతన ఆవిష్కరణలు పరిశోధనలకు పెంపొందించేందుకు సైన్స్ ల్యాబ్లు సహాయపడతాయన్నారు. ముఖ్యంగా మూఢనమ్మకాలపై ఉన్న భ్రమణం విద్యార్థుల నుండి తొలగిపోతుందని తెలియజేశారు. ప్రయోగాల ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని అందించేందుకు సైన్స్ ల్యాబ్ లు ఉపయోగపడతాయన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, కిషోర్ కుమార్, ఈరన్న, ఉపాధ్యాయులు నల్లే శివరాజ్, అజయ్, శ్రీనివాస్, మాధవి, రమేష్ ,హేమ, తిమ్మప్ప, మీనా, ఖాసీం , గ్రామస్తులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు ప్రారంభానికి ముందుగా హార్వెస్టర్ డ్రైవర్లు, ఓనర్లతో సమావేశం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** మండలంలో వరి కొనుగోలు శుక్రవారం ప్రారంభమవుతున్న నేపథ్యంలో హార్వెస్టర్ డ్రైవర్లు మరియు యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ చింతా రవి, వ్యవసాయాధికారి గణేష్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో అధికారులు వరి కోత సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై డ్రైవర్లకు, యజమానులకు సూచనలు అందించారు. తహసిల్దార్ చింతా రవి మాట్లాడుతూ, వరి కోత సమయంలో చెత్త, తాలు, మట్టి గడ్డలు కలిసిపోకుండా జాగ్రత్త వహించాలి. బ్లోయర్ ఎప్పుడూ ఆన్‌లో ఉంచాలి. అలాగే హార్వెస్టర్ ఆర్పీఎం 19 నుండి 20 మధ్య ఉంచితే గింజల నాణ్యత కాపాడబడుతుంది, అని తెలిపారు. వ్యవసాయాధికారి గణేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయం చేసుకోవాలని, ప్రతి హార్వెస్టర్ యజమాని మరియు డ్రైవర్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## బీసీ సంఘాల మద్దతుకు సంపూర్ణ మద్దతు
### లంబాడీ హక్కుల పోరాట సమితి
### జిల్లా అధ్యక్షులు రాము నాయక్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** రాష్ట్ర బీసీ సంఘం పిలుపుమేరకు 42 శాతం బీసీ బిల్లు ఆమోదం కోసం శనివారం బీసీ సంఘాలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు రాము నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లంబాడి హక్కుల పోరాట సమితి బీసీ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు .అదేవిధంగా మండలంలో బీసీ బిల్లుకు మద్దతు అన్ని మండలాల్లో ఉన్న బీసీ సంఘాలకు లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలు మద్దతు తెలిపాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు రామ్ బల నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందర్ నాయక్ ఆదేశాలకు అనుసారంగా ధర్నాలో పాల్గొని విజయవంతం చేస్తామని ఆయన పిలుపునిచ్చారు.

## జిల్లా టీఎల్‌ఎంలో మండలానికి రెండు బహుమతులు




**నవాబుపేట్ సూర్య న్యూస్:** జిల్లాస్థాయి టీఎల్ఎం మేళాలో మండలానికి రెండు బహుమతులు వచ్చినట్లు ఎంఈఓ నాగ్యానాయక్ తెలిపారు.శుక్రవారం జిల్లా స్థాయి టీఎల్ఎం మేళాను జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగిందని,ఈ మేళాలో మండల పరిధిలోని చెన్నారెడ్డిపల్లి పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్ పర్యావరణ అధ్యయనాలు(ఎన్విరాన్మెంటల్ స్టడీస్)విభాగంలో తయారుచేసిన టీఎల్ఎంకు జిల్లాస్థాయి ప్రథమ బహుమతి వచ్చినట్లు,అదేవిధంగా కూచూరు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు జగదీశ్వర్ రెడ్డి గణితశాస్త్ర విభాగంలో తయారుచేసిన టీఎల్ఎంకు జిల్లాస్థాయి ప్రథమ బహుమతి వచ్చినట్లు ఎంఈఓ నాగ్యానాయక్ తెలిపారు.కాగా జిల్లాస్థాయి టీఎల్ఎంలో ప్రథమ బహుమతులు సాధించిన ఉపాధ్యాయులకు ఎంఈఓ నాగ్యానాయక్,మండల పరిధిలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు,పలు రాజకీయ పార్టీ నాయకులు,పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి జేఏసీ బందుకు బిజెపి, కాంగ్రెస్, సిపిఐ పార్టీల సంపూర్ణ మద్దతు

**పాలమూరు సూర్య న్యూస్:** బీసీ సామాజిక న్యాయం కోసం 42 శాత రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నేడు జరగనున్న బందుకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.శాంతి కుమార్, ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ తమ పార్టీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజల మెజార్టీ అభిప్రాయం మేరకే జిల్లా అధ్యక్ష పదవి..!
### - ఏఐసిసి అబ్జర్వర్ పుదుచ్చేరి మాజీ సీఎం వి నారాయణస్వామి వెల్లడి.



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ డిసిసి అధ్యక్ష పదవి ఎన్నికకు ముక్తకంఠంతో నాయకులు కార్యకర్తలు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసే దిశగా డిసిసి అధ్యక్షులు నియామక ప్రక్రియ పూర్తిచేసే దిశగా సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమం అల్లంపూర్ నియోజకవర్గం లోని శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయా మండలాల సమన్వయ కమిటీ సమావేశం అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసిసి కార్యదర్శి డాక్టర్.ఎస్.ఎ.సంపత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి అబ్జర్వర్లు పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రివర్యులు వి నారాయణస్వామి హాజరయ్యారు. మరియు టిపిసిసి అబ్జర్వర్లు సంధ్యారెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి కొత్త అధ్యక్షుడు ఎంపిక కోసం అభిప్రాయాలు సేకరించేందుకే ఈ సమావేశానికి విచ్చేశామని తెలిపారు. నాయకుల కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి ఈనెల 22వ తేదీన ఏఐసిసికి నివేదికకు అందజేస్తామని తెలిపారు. మెజారిటీ అభిప్రాయం మేరకు అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని జిల్లా అధ్యక్షుడి ఎంపికపై ఏఐసిసి తుది నిర్ణయం తీసుకుంటుంది అన్నారు. అనంతరం ఆయా మండల పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్ష పదవి ఎంపిక పూర్తి పారదర్శకంగా అందరి అభిప్రాయం మేరకు అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని ఏఐసిసి డిసిసి అధ్యక్షుల నియామకంపై తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి కొంతమంది అప్లికేషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరిత తిరుపతయ్య, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్, ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారాం రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, తెలంగాణ రాష్ట్ర టెలికాం నెంబర్ ఇస్మాయిల్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమలేష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎనుముల నాగరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగ శిరోమణి, వడ్డేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారు రామకృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఆయా మండలాల అధ్యక్షులు నాయకులు అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## డాక్టరేట్ పొందిన ఏబీవీపీ స్కాలర్ ను అభినందించిన బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ



**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లా పానగల్ మండలం దావూద్ ఖాన్ పల్లి కి చెందిన కొంకల గట్టయ్య నాయుడు కంప్యూటర్ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ లో ఉస్మానియా విశ్వవిద్యాలయం వారిచే డాక్టరేట్ పొందిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ డా. కొంకల గట్టయ్య నాయుడు బాల్యం నుంచి స్వయంసేవక్ గా ఉంటూ విద్యార్థి దశలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి పట్టణ అధ్యక్షునిగా వనపర్తి బద్దన బాగ్ ప్రముఖ్ గాఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేసి తదానంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం కంప్యూటర్ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ పొందడంతో వివిధ క్షేత్రాల బాధ్యులు అభినందించడం జరిగిందని. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు పెద్దమందడి మండల అధ్యక్షులు ముప్పూరు చెన్నయ్య వనపర్తి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఆగపోగ్ చాణక్య తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి మండలం కు డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నిధులు కేటాయించండి
### - వడ్డేపల్లి మాజి జడ్పిటిసి కాశపోగు రాజు

**ఐజ సూర్య న్యూస్ :** అలంపూర్ నియోజకవర్గంలోని పలు మండలాలలో అధిక లోడుతో ఇసుక టిప్పర్లు తిరగడం వలన పరిసర గ్రామాల రోడ్లు పెద్ద ఎత్తున గుంతల మయమై ప్రజలకు తిరగకుండా ఇబ్బందులకు గురవుతోందని అటువంటి వాటి పునరుద్ధరణ లో భాగంగా తుమ్మిళ్ళ నుండి ముండ్లదిన్నే నుండి కొంకల మీదుగా శాంతినగర్ నుండి కొయిలదిన్నే మీదుగా నేషనల్ హైవే మీదుగా ఇసుక ట్రిప్పర్లు ట్రాక్టర్లు అధిక లోడుతో పోవడం వలన రొడ్లు గుంతల మయంగా మారాయి వర్షాకాలంలో రొడ్ల పై జారి పడి గాయాల బారిన పడుతున్నారు. చిన్న ధన్వాడ నుండి పచ్చర్ల మీదుగా తనగల రొడ్డు మీదుగా ఇసుక ట్రాక్టర్లు తనగల రొడ్డు మీదుగా వెళ్ళడం వలన గుంతల మయంగా మారింది. కావున వడ్డేపల్లి మండల గ్రామాలు కొంకల,తనగల, కొయిలదిన్నే ,జిల్లేడుదిన్నే గ్రామాల రొడ్లకు డిఎంఎఫ్టి నిధులు కేటాయించాలని గౌరవ కలెక్టర్ వినతిపత్రం ఇచ్చిన మాజి జడ్పిటిసి కాశపోగు రాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ,అజయన్న సేవాదళం తాలుకా అధ్యక్షుడు చాగపురం మతిన్, తనగల మహేంద్ర ,ప్రసంగీ పాల్గొన్నారు.

## డిజిటల్ లెర్నింగ్ తరగతుల్లో ఆయా మండలాల ఉపాధ్యాయులు



**ఐజ సూర్య న్యూస్ :** ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శిక్షణా కార్యక్రమమును పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐజ నందు అయిజ, వడ్డేపల్లి,రాజోలి మండలాల సాంఘిక శాస్త్రం, ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా అయిజ మండల విద్యాధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు హాజరయ్యి శిక్షణా యొక్క ఉద్దేశ్యం గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విద్యను సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ శిక్షణ ఉపయోగకరమని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కోడింగ్ - డీకోడింగ్ , ఏఐ టూల్స్ ఉపయోగించి విధిగా అందరూ బోధించాలని అన్నారు. డిజిటల్ వినియోగం పై ప్రతి ఉపాధ్యాయుడు సంపూర్ణమైన అవగాహనను కలిగి ఉండాలన్నారు. ఇతరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటర్ నెట్, సోషల్ మీడియాను గౌరవప్రదంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్స్ పి. విజయ భాస్కర్ రెడ్డి, ఎస్. రామాంజనేయులు, జి. సుమలత, కె . రాజేష్ కుమార్ మరియు ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, భీమేశ్వర రెడ్డి, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో సీపీఆర్ పై విద్యార్థినిలకు అహగాహనా సాధస్సు



**రేవల్లి సూర్య న్యూస్ :** ఈమధ్య కాలంలో ప్రజలు గుండె కు సంబంధించిన కారణాల వాళ్ళ మరణించిన సంఘటనలు చాలా జరుగుతున్నాయి. అలాంటి అత్యవసర సమయంలో వారిని కాపాడడానికి చేయవలసిన సత్వార చర్య లలో ఒకటి సిపిఆర్ చేయడం.సిపిఆర్ ఎలా చేయాలి అనే అవగాహన ను శుక్రవారం రేవల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల విద్యార్థిని లకు ఒక సదస్సు నిర్వహించి వారికీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ను 108 జిల్లా మేనేజర్ మహబూబ్ పాషా,108 ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్, ఇ ఎం టీ నరసింహ, పైలెట్ కిరణ్ కుమార్ చారి కస్తూర్బా పాఠశాల ఎస్ ఓ జ్యోతి, స్టాప్ పాల్గొనడం జరిగింది.

# బీసీ రిజర్వేషన్‌ల సాధనకై బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్ పిలుపు

## - బిజెపి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవోలను జారీ చేసిన విషయం తెలిసిందే ఈ విషయంపై కొందరు తెలంగాణ హైకోర్టు కెళ్ళి స్టే తెచ్చి బీసీలకు అన్యాయం చేస్తున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం సామాజిక న్యాయం జరగాలంటే 60 శాతం జనాభా గల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని కోరుతూ అక్టోబర్ 18న తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ బంద్ కు పిలుపునిచ్చింది. దీనికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ రెడ్డిని జెఏసి నాయకులు శుక్రవారం కలిసి బందుకు మద్దతు ఇవ్వాలని కోరారు. జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి బిజెపి బందుకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. జిల్లాలోని జాతీయ,రాష్ట్ర పదాదికారులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా పదాధికారులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా సెల్ కన్వీనర్లు, జోనల్ ఇన్చార్జిలు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇతర ప్రత్యేక ఆహ్వానితులు, పార్టీ శ్రేయోభిలాషులు, కార్యకర్తలు సకాలములో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

## - బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీరాములు



**లింగాల, సూర్య న్యూస్:** విద్యార్థులు చిన్నతనం నుంచే చక్కని క్రమశిక్షణ అలవర్చుకుంటూ ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీరాములు అన్నారు. శుక్రవారం లింగాల వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీరాములు విద్యార్థులకు దుప్పట్లు ప్లేట్లు ఇతర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వసతి గృహంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వార్డెన్ ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు కృషి చేయాలని మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఆయన సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం తదితర అంశాలపై పూర్తి జాగ్రత్తగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో ఆర్అండ్‌బి రోడ్లకు మహర్దశ

## - రహదారుల పునరుద్ధరణకు క్యాబినెట్ ఆమోదం
## - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
## - సీఎం రేవంత్ రెడ్డి.అర్ అండ్ బి మంత్రి కోమటి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం లోని ఆర్ అండ్ బి రోడ్ల మరమ్మతులు నూతన రోడ్ల నిర్మాణానికి రూ. 80 కోట్లు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి తెలిపారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కురోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు రహదారుల పునరుద్ధరణకు రూ 80 కోట్ల నిధులు మంజూరనట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు 10వేల కోట్ల రూపాయలతో 6000 కిలోమీటర్ల మేర రోడ్ల పునరుద్ధరణకు గురువారం క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు ఇందులో భాగంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వనపర్తి నుంచి గోపాల్పేట ,బుద్ధారం గండి వరకు రోడ్డు పునరుద్ధరణకు రూ.51 కోట్ల 54 లక్షల రూపాయలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు అదేవిధంగా వనపర్తి నుంచి ఆత్మకూరు రోడ్డు వనపర్తి టు రాజపేట వరకు రూ.12 కోట్ల 82 లక్షలు వనపర్తి నుంచి బుద్ధారం రోడ్డు చిట్యాల మీదుగా 14 కోట్ల 68 లక్షలు నిధులు మంజరాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా

## - ఎవ్వరు అధైర్యపడొద్దు - మాజీ మంత్రి డా.లక్ష్మారెడ్డి

**నవాబుపేట్ సూర్య న్యూస్:** ఎల్లవేళలా బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని, ఎవ్వరు అధైర్యపడొద్దని మాజీమంత్రి,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డా.లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని యన్మన్ గండ్ల మాజీ సర్పంచ్ (జయమ్మ) హన్మంతు ఇటీవల అనారోగ్యంతో జిల్లా కేంద్రంలోని సాయి శిల్ప ఆసుపత్రిలో చేరడం జరిగింది.వైద్యులు హన్మంతుకు శస్త్ర చికిత్స నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, వెంటనే స్పందిస్తూ శుక్రవారం ఉదయం సాయిశిల్ప ఆసుపత్రికి చేరుకుని హన్మంతును పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ,ఆస్పత్రిలోని సంబంధిత డాక్టర్లతో హన్మంతు ఆరోగ్య పరిస్థితులు స్వయంగా అడిగి తెలుసుకొని,మంచి వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన ప్రతి ఒక్కరికి నేను ఎల్లవేళలా అండగా ఉంటానని, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలే నాబలం, నాధైర్యం అని, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఏ ఆపద వచ్చిన వారివెంట నేనుంటానని ఆయన అన్నారు.హన్మంతును పరామర్శించడానికి వచ్చిన డా.లక్ష్మారెడ్డి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడెమోని నర్సింలు, మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి, ప్రతాప్, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెంకట్ రాములు, గండు చెన్నయ్య, కృష్ణయ్య గౌడ్, సంజీవరెడ్డి, నరసింహులు, హన్మంత్ నాయక్, గోవింద నాయక్, చెన్నయ్య, నాగరాజు, పరుశురాం తదితర నాయకులు ఉన్నారు.



# ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి

## - మంత్రి వాకిటి శ్రీహరి



**కృష్ణ సూర్య న్యూస్ :** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అండగా ఉందని పశు సంవర్ధక, డైయిరీ అభివృద్ధి, క్రీడా, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మండలంలోని హిందూపూర్ సమీపంలో బసవేశ్వర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగామంత్రి హాజరై ప్రభుత్వం నుంచి మంజూరైనా కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్నప్పటి నుండి 9నెలల తరువాత చెక్కులు వచ్చేవి ప్రతి పేదవాడి ఇంట్లో జరిగే శుభకార్యంలో ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని అప్లై చేసుకున్న కొన్ని రోజులకే లబ్ధిదారులకు చెక్కులు కాంగ్రెస్ సర్కార్ పంపిణీ చేసిందన్నారు. మహిళలు ఈ డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవలన్నారు. ఆనంతరం గూడేబల్లూర్ సమీపంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.. పండించిన పంటను పక్క రాష్ట్రాలకు అమ్ముకునే పరిస్థితి గత ప్రభుత్వ హయంలో ఉండేదని, గత ప్రభుత్వ హయంలో వరి వేస్తే ఉరి అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వరి వేస్తే సిరి అంటున్నాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరువాత రైతులకు గిట్టుబాటు ధర కల్పించి పండించిన ప్రతిగింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. కాబట్టి రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రంలోనే అమ్ముకోవాలన్నారు. ప్రతి క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. మీరు కోరుకుంటే ఇక్కడే గుడబల్లూరులో ఐకేపీ సెంటర్ ఏర్పాటు చేస్తాను. వచ్చే 3 ఏళ్లలో కృష్ణా మండలంలోని ప్రతి గ్రామానికి బీటి రోడ్డు వేస్తామని మన పిల్లలకు మంచి భోజనం అందించాలని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు డైట్,కాస్మోటిక్ చార్జెస్ పెంచాం అన్నారు. గతంలో ఎప్పుడో ఒకసారి పండుగకి సన్నబియ్యం తినే వారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడు రోజూ సన్నబియ్యం తినాలనే సంకల్పంతో రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు సర్ఫరాజ్, పల్లె సురేష్, నాయకులు ఆనంద్ గౌడ్, తమ్మప్ప, రవీంధర్, శివరాం రెడ్డి, నారాయణ, దేవేంద్రప్ప, రాకేష్,సంతోష్, వెంకటేష్ ,కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, నగేందర్,ఆయా గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో రాణించాలి



**మహబూబ్‌నగర్ క్రీడలు సూర్య న్యూస్:** ఎస్‌జిఎఫ్ అండర్ 19 వాలీబాల్ బాయ్స్ మరియు గర్ల్స్ సెలక్షన్స్‌కి 60 మంది క్రీడాకారులు ఎంపికలకు హాజరయ్యారు.గర్ల్స్ 12 మందిని బాయ్స్ 12 మందిని మెయిన్ టీం కు శుక్రవారం సెలక్షన్ చేస్తామని ఎస్‌జిఎఫ్ సెక్రటరీ శుక్రవారం ఈ ప్రకటనలో తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 18 న సదాశివపేట్ సంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు బాలికల జట్టును పంపించామన్నారు. ఈ సెలక్షన్స్‌కి అతిథులుగా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ డాక్టర్ ఆర్ శారదబాయి, వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ చెన్న వీరయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు సుచేతన్ రెడ్డి, రామచందర్, రమేష్ బాబు, ఉమ్మడి జిల్లా నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారని తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757